
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5

ఆదివారం 8 జూన్ 2025

చికెన్ ధరలు	
లైవ్	132
డ్రెస్	192
స్కిన్‌లెస్	220
గుడ్లు డజన్	72
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	39.0
కనిష్ఠం	24.8

సాగు సలహాలకో యాప్



చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు జగ మంతా కనిపిస్తుంది. ఇప్పుడు ఏ సమాచారం కావాలన్నా గూగుల్‌లో వెతకడమే. గతంలో రైతులు పంటలకు వచ్చే తెగుళ్ల నివారణ, సాగులో మెళకువలకోసం వ్యవసాయ అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం ఓ యాప్ అందుబాటులోకి వచ్చింది..

7





ఎస్ఎల్‌బీసీ సొరంగం

భూ సేకరణే ప్రధాన సమస్య

» పరిహారం, పునరావాసంపై నిర్వాసితులకు దక్కని ఊరట

» కీలక ప్రాజెక్టులన్నింటికీ ఇదే అడ్డంకి

» భూసేకరణపై ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలంటోన్న సీఎం, మంత్రులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కీలకమైన సాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణే ప్రధాన సమస్యగా మారింది. భూములకు బహిరంగ మార్కెట్‌లో ధరలు ఏటేటా పెరుగుతుండడంతో అదే స్థాయిలో తమ భూములకు పరిహారమివ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. భూములతో పాటు ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల ప్యాకేజీల విషయంలోనూ ఇదేరీతిలో సంతృప్తి పరచలేని పరిస్థితి నెలకొంది.

– (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

జిల్లాలోనిఎస్ఎల్‌బీసీ(అండర్‌టన్నెల్), డిండి ఎత్తిపోతల పథకం, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల వంటి కీలకమైన సాగునీటి ప్రాజెక్టులన్నింటిలో భూసేకరణ సమస్య తెరమీదకు వచ్చింది. తాజాగా శుక్రవారం యాదాద్రి-భువనగిరి జిల్లాలోని గంధమల్ల రిజర్వాయర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సభలో సీఎం సహా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులన్నింటినీ వచ్చేమూడున్నరేళ్లలో పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆ సందర్భంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణ త్వరగా ముగిసేలాఎమ్మెల్యేలు చొరవతీసుకొవాలని, నిర్వాసితులతో మాట్లాడి భూములిచ్చేలా ఒప్పించాలని సూచించడం భూసేకరణలో ఎదురవుతున్న ఆటంకాల తీవ్రతని తెలియజేస్తోంది.

ఎస్ఎల్‌బీసీకి పునరావాసం, అటవీ అనుమతులపై..

ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తోన్న రెండు టన్నెల్స్ నడుమ డిండిపై తెల్దేవర్‌పల్లి వద్ద నిర్మిస్తోన్న నక్కలగండి (డిండిబ్యాలెన్సింగ్ రిజర్వాయర్) రిజర్వాయర్‌లో ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ఫారెస్ట్‌కు చెందిన 281.93 హెక్టార్ల భూమి ముంపునకు లోనవుతుంది. ఈ భూములను ప్రాజెక్టుకు కేటాయించేందుకు కేంద్ర అటవీశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఇందుకోసం ఇప్పటికే కేంద్ర అటవీశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక సంప్రదింపులు జరిగాయి. ఈ భూమిని కేంద్రం కేటాయిస్తే, దీనికి బదులుగా రిజర్వ్‌ఫారెస్ట్ ఆవల నేరేడుగొమ్మ మండలంలోనే 790 హెక్టార్లలో అడవిని అభివృద్ధి చేసి ఇచ్చేందుకు రంగం సిద్ధంచేశారు. ఇందుకోసం రాష్ట్రం నుంచి కేంద్రంపై ఒత్తిడి తేవాల్సి ఉంది.

నక్కలగండి రిజర్వాయర్ నిర్మాణంతో నల్లగొండ జిల్లాలోని చందంపేట మండలంలోని నక్కలగండి తండా, నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలంలోని కేశ్యతండ, మర్లపాడుతండాలు ముంపునకు లోనవుతున్నాయి. 2015-16లో నిర్వహించిన సామాజిక,ఆర్థిక సర్వే ప్రకారం ఆయా తండాల్లో 629 గిరిజన కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారు. వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. నక్కలగండి తండాకు సంబంధించి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మించేందుకు చింతపల్లి మండలం నసర్లపల్లి వద్ద 10 ఎకరాల భూమిని పరిశీలించి అక్కడ ఆర్‌అండ్‌ఆర్‌సెంటర్ నిర్మించాలని నిర్ణయించినా ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదు. అటు నాగర్‌కర్నూల్ జిల్లా ..

గంధమల్ల రిజర్వాయర్ కింద పరిహారంపై చిక్కుముడి

ఆలేరు నియోజకవర్గంలో 60వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన 1.43 టీఎంసీల సామర్థ్యంగల గంధమల్ల రిజర్వాయర్ కింద భూసేకరణ తలకుమించిన భారమవుతోంది. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 1028.83 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇక్కడ భూములకు ఎకరాకు కనీసం రూ.45 లక్షల పరిహారమివ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం గరిష్ఠంగా రూ.14లక్షలకు మించి ఇవ్వలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ భూసేకరణకు రైతులను ఒప్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉండడంతో ఇటు ప్రభుత్వాన్ని ఒప్పించడానికి, అటు రైతులను సంతృప్తిపరచడానికి ఎలాంటి కార్యాచరణ అమలులోకి తెస్తారనే అంశంపైనే ఈ ప్రాజెక్టు భూసేకరణ చిక్కుముడి వీడనుంది. అలాగే బస్వాపూర్ రిజర్వాయర్ కింద నిర్వాసితులకు సైతం ఇంకా భూసేకరణ నిమిత్తం రూ.500 కోట్ల పరిహారమివ్వాల్సి ఉండగా, ఇళ్లు కోల్పోయిన మూడు తండాల వాసులకు సంబంధించి 83 కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాల్సి ఉంది.

మిగతా 7వ పేజీలో..

ఎండలు బాబోయ్

వేములపల్లిలో 41.8 డిగ్రీల నమోదు

నల్లగొండ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భానుడి ప్రతాపం కొనసాగుతూనే ఉంది. ఈ ఏడాది కాస్త ముందుగా వచ్చిన రుతుపవనాలతో ఎండలు తగ్గాయని జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ జిల్లాలో శుక్రవారం, శనివారం రెండు రోజులు ఎండలు దంచి కొట్టడంతో 41 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం జిల్లాలో 17 మండలాలవారీగా నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా.. వేములపల్లి, కట్టంగూరు, దామరచర్ల, తిప్పర్తి, హాలియా తదితర మండలాల్లో 41 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి.

మండలం	గరిష్ఠం
వేములపల్లి	41.8
కట్టంగూరు	41.6
దామరచర్ల	41.4
తిప్పర్తి	41.3
హాలియా	41.2
చిట్యాల	41.2
మాడ్గులపల్లి	41.1
చందంపేట	41.1
త్రిపురారం	41.0
నల్లగొండ	40.8
మిర్యాలగూడ	40.7
తిరుమలగిరి(సాగర్)	40.3
నకిరేకల్	40.1
నిడమనూరు	40.1
చండూరు	40.0
శాలిగౌరారం	39.8
డిండి	39.7



నేడు మృగశిర కార్తె

చేపలకు భలే గిరాకీ



నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభమవుతుంది. వాతావరణమంతా చల్లబడింది. మృగశిర కార్తె మొదటిరోజున ప్రజ లు చేపలు తినటం ఆనవాయితీగా వస్తుంది. అందుకోసం ప్రజలు చేపలను కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు పరుగులు పెట్టారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం వేళల నుంచి రాత్రి వరకు చేపల విక్రయాలు ముమ్మరంగా కొనసాగాయి. మృగశిర కార్తె రోజున చేపలను తప్పనిసరిగా తినాలనే సంప్రదాయం ఉండడంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా స్థాయికి తగినట్లుగా చేపలను కొనుగోలుచేశారు. మృగశిర కార్తె సందర్భంగా చేపల వ్యాపారులు ముందుగానే నల్లగొండ చుట్టుపక్కల చెరువుల్లోని చేపలను తెచ్చి నిల్వ చేసుకున్నారు. పట్టణంలోని పానగల్ బైపాస్‌రోడ్‌లో ఇరువైపులా బతికున్న చేపలను అందుబాటులో ఉంచారు. ప్రకాశంబజార్‌లోని చేపల మార్కెట్, దేవరకొండ రోడ్, హైదరాబాద్ రోడ్ తదితర ప్రాంతాల్లో అధికస్థాయిలో చేపలు విక్రయించారు. బొచ్చెలు కిలో రూ.250, రవ్వలు రూ.240, కొర్రమీను రూ.600, బురదమట్టలు 400, పచ్చిరొయ్యలు 600 చొప్పు న విక్రయించారు. డిమాండ్ పెరగటంతో చేపల వ్యాపారులు ఎప్పటికప్పుడు ధరలను పెంచి విక్రయించారు. దీంతో ప్రజలు కొంత ఇబ్బందికి గురయ్యారు.

నేడు శాలిగౌరారం ప్రాజెక్టు నీటి విడుదల

● పాల్గొననున్న ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్



శాలిగౌరారం ప్రాజెక్ట్‌లో నీటిమట్టం

శాలిగౌరారం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నీటిని ఆదివారం విడుదల చేయనున్నారు. వానాకాలం సీజన్‌కు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆదివారం ఉదయం 11 గంటలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ నీటిని విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 21 అడుగులకు 18.5 అడుగుల నీరు ఉంది. మూసీ నది పల్లివాడ హెడ్‌వర్క్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుంది. వానాకాలం సీజన్‌లో ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో ఏడు గ్రామాల పరిధిలో 5వేల ఎకరాల భూమి సేద్యం కానుంది. నీటి విడుదలకు నీటి పారుదల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆక్రమణకు గురవుతున్న జిల్లాకేంద్రం సమీపంలోని వల్లభరావు చెరువు



చెరవులు

● కబ్జాకోరల్లో జల వనరులు

● యథేచ్ఛగా వెంచర్ల ఏర్పాటు

● హద్దులను చెరిపి వేసి ఆక్రమిస్తున్న వైనం

● చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలు

పల్లెకు, పట్టణానికి చెరువే అందం. గ్రామం ఆర్థికంగా పరిపుష్టి సాధించాలన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నా చెరువు నీరే ఆధారం. ఇంతటి మేలు చేసే చెరువులను కొందరు చెర బడుతున్నారు. కబ్జా కోరల్లో చెరువులు విలవిల్లాడుతున్నాయి. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువులు ప్రస్తుతం చాలా వరకు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. వందల ఎకరాల చెరువులను కబ్జా చేస్తూ, కాసులు వెనుకేసుకుంటున్నా ఇటు పాలకులు, అటు అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. రానున్న వర్షాకాలం దృష్ట్యా చెరువులు నిండి, లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉన్నా పట్టించుకునే వారు లేరంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

● ఆంధ్రజ్యోతి- నల్లగొండ

నల్లగొండ జిల్లాకేంద్రం పానగల్ బైపాస్ సమీపంలోని మినీట్యాంక్ బండ్‌గా రూపుదిద్దాల్సిన వల్లభరావు(బతుకమ్మ) చెరువు శిఖం ఆక్రమణదారుల పాలవుతోంది. గతంలో ఉన్న హద్దులను సైతం చెరిపివేసి ప్రహరీల నిర్మాణాలుచేసి గేట్లను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాలతో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు నోటీసులు కూడా జారీచేశారు. అయితే ఆ తరువాత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో తిరిగి యథావిధిగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.



వల్లభరావు చెరువులో అక్రమ నిర్మాణాలు

పక్కన సర్వే నెంబర్లలో చెరువు శిఖం భూమిని చూపిస్తూ తప్పుడు పత్రాలను సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 86 ఎకరాలు కలిగిన ఈ చెరువు శిఖం మరోసారి ఆక్రమణలకు గురవుతుంది. ఈ వల్లభరావు చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2.50కోట్లు కేటాయించడంతోపాటు 2022 సంవత్సరం ఏప్రిల్ 5న అభివృద్ధి పనులకు అప్పటి మంత్రులతో శంకుస్థాపనలు కూడా జరిగాయి. మూడేళ్ల క్రితం వల్లభరావు చెరువు ఆక్రమణకు గురికావడంతో పోలీస్ బందోబస్తు మధ్య అధికార యంత్రాంగం ఆక్రమణలను తొలగించడమే కాకుండా మరోసారి హద్దులను కూడా నిర్ణయించింది. అయితే ఆక్రమణదారులు కొంతకాలంపాటు సద్దుమనిగినట్టుగా ఉండి మళ్లీ కొన్ని రోజులుగా చెరువు శిఖాన్ని ఆక్రమించే దిశగా అడుగులు వేస్తూ తమకు తోచిన విధంగా ఎలాంటి కాగితాలు లేకున్నప్పటికీ కొత్తగా కాగితాలు సృష్టించి ప్రహరీలు నిర్మించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. ఈ చెరువు శిఖంలో నీటి పారుదల శాఖ అధికారులు గతంలో హద్దులు కూడా నిర్ణయించి దిమ్మెలను కూడా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఆ దిమ్మెలు నామరూపాలు లేకుండా పోయాయి. దీంతో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రహరీలు నిర్మిస్తూ చెరువు శిఖాన్ని కబ్జా చేయడం గమనార్హం.

గతంలో ఉన్న హద్దులు కానరాని పరిస్థితి..

కొంత మంది ఆక్రమణదారులు చెరువు శిఖాన్ని కబ్జా చేస్తుండడంతో..

మిగతా 8వ పేజీలో..

కబ్జాదారుల్లో రాజకీయ నేతలు

జిల్లాకేంద్రంలోని వల్లభరావు చెరువు ఆక్రమణలో కొందరు సాధారణ వ్యక్తులతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు శిఖం రోజురోజుకు ఆక్రమణదారుల చేతుల్లో చిక్కుకుంది. చెరువును అభివృద్ధి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తుండగా నీటిపారుదల శాఖ సైతం పట్టించుకోకపోవడంతో 86 ఎకరాలకుపైగా ఉండాల్సిన చెరువు శిఖం భూమి కుంచించుకుపోయే పరిస్థితి ఏర్పడింది. రూ.కోట్ల విలువైన వల్లభరావు చెరువు భూమిని కాపాడాలంటే హైదరాబాద్‌లో మాదిరిగా హైడ్రా వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ నల్లగొండకు వచ్చి తీరాలని స్థానికులు కోరుతున్నారు. మినిట్యాంక్ బండ్‌గా రూపుదిద్దాల్సిన వల్లభరావు చెరువును ఒకవైపు ఆక్రమణదారులు కబ్జా చేస్తుండగా, మరోవైపు చెరువు కట్టపై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కొంత మంది అసాంఘిక శక్తులు మద్యం తాగుతూ దారిన వచ్చి పోయే వారిని ఇబ్బందులను గురిచేస్తున్నట్లు సమాచారం. అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్యలు ఏర్పడుతున్నాయని, కొంతమంది నీటిపారుదల శాఖ అధికారులు, రాజకీయ నాయకులు ఇతరులతో సఖ్యతగా ఉండి శిఖం భూమి అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి.

దర్వేశిపురం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

» పనులకు త్వరలో సీఎంతో శంకుస్థాపన » రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్, జూన్7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రేణుకా ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య, ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి మొదటగా గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన పుట్ట మండపాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎల్లమ్మ తల్లి ఎంతో మహిమ గల దేవతన్నారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు నేరవేరుస్తుందన్నారు. ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరు చల్లగా ఉండాలని వేడుకున్నానని తెలిపారు. రూ.6కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ప్రణాళికను రూపొందించాలని ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశాలిచ్చారు. ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డిచేతుల మీదుగా త్వరలో ప్రారంభం చేయిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ శిశుపాల్‌రెడ్డి, ఆర్‌టీఏ మెంబర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, నాగేశ్వర్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, రాజయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, శివయ్య, రాంబాబు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంట్‌రెడ్డి

అమ్మవారికి బోనం సమర్పణ

మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు శనివారం ఎల్లమ్మ తల్లికి దర్వేశిపురం, పర్వతగిరి గ్రామస్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నారు. మూడు రోజులపాటు జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య తెలిపారు.

రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ రూరల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావస్తుందని, ఇప్పటికే రెండు సీజన్లు ముగిశాయని, ఈ వానకాలం సీజన్‌లో మూడు సీజన్లు అవుతాయన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని పంటలను సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాను వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. మూడు సీజన్లకు ఒకేసారి నిధులు విడుదల చేయాలని కోరారు. సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నకిలీలను అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా పాలడుగు నాగార్జున వ్యవహరించగా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

భక్తి శ్రద్ధలతో బక్రీద్

» సామూహికంగా ప్రార్థనలు చేసిన ముస్లింలు

» మైనార్టీల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు

» రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



జిల్లాకేంద్రంలో ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



వేడుకల్లో మాట్లాడుతున్న కోమటిరెడ్డి, చిత్రంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మునుగోడురోడ్‌లో గల ఈద్గా వద్ద శనివారం ఉదయం 9.30 గంటలకు వందలాది మంది ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేశారు. మత గురువు మౌలానా ఏహసానుద్దీన్ ముస్లింతో సామూహిక ప్రార్థనలు చేయించి ప్రసంగించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు ఈద్గాకు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ఈద్గాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామినియాలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్‌లు ప్రత్యేకంగా హాజరై ముస్లింల ప్రార్థనలు ముగిసిన అనంతరం మత పెద్దలు, ప్రముఖులు, ముఖ్యఅతిథులను కలుసుకొని ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పండుగని అన్నారు. మహమ్మద్ ప్రవక్త అందించిన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం ముస్లింలు పెద్దల సమాధుల వద్దకు వెళ్లి పూలను సమర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పేదలకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు. ముస్లింల గృహాల్లో కుర్బానీ ఇచ్చారు. ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించింది. కార్యక్రమంలో మత పెద్దలు డాక్టర్ హఫీజ్ ఖాన్, డాక్టర్ ఏ ఏ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మలమోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, ఆర్డీవో అశోక్ రెడ్డి, కమిషనర్ ముస్తాబ్‌అలీ, ఇంతియాజ్ అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, అల్లి సుభాష్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బొమ్మను చేసి సీసాలో అమర్చి



● సీసాల్లో వివిధ రకాల చెక్క బొమ్మలుచేస్తోన్న పోతులూరిచారి ● ఇప్పటివరకు 40 బొమ్మల తయారీ

సూర్యాపేటలోని సీతారాంపురం కాలనీకి చెందిన కూరెళ్ల పోతులూరిచారి ఆసక్తితో పాటు కృషి ఉంటే విభిన్న ఆలోచనలతో అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపిస్తున్నారు. జీవితం కోసం కుల వృత్తిపై ఆధారపడటం సహజం కాగా ఆ పనిలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. చెక్కలతో చక్కని బొమ్మలు తయారు చేసి వాటిని సీసాల్లో పొందికగా అమర్చి అబ్బురపడేలా తీర్చిదిద్దుతున్నారు. తాత నర్సయ్య స్ఫూర్తితో చెక్కలతో బొమ్మలు చెక్కుతూ వాటిని గాజు సీసాల్లో అమర్చుతూ ఔరా అనిపిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట(కలెక్టరేట్)

చెక్క ముక్కలను తీసుకుని తాను తయారు చేయాలనుకున్న చిత్రాన్ని మందు పెట్టుకుని దాన్ని చూస్తూ చెక్కపై బొమ్మను చెక్కుతారు. బొమ్మను తయారు చేయడం పెద్ద కష్టం కానప్పటికీ సీసాలో అమర్చడం మాత్రం కష్టమైన పని అని పోతులూరిచారి చెప్పారు. ముందుగా తయారుచేసిన బొమ్మను సీసాలో పట్టే సైజులో చేస్తారు. అనంతరం ఆ బొమ్మను పలు విభాగాలుగా ముక్కలుగా చేసి తర్వాత ఆ ముక్కలను సీసాలోకి ఇనుప సువ్వ ద్వారా ఒక్కొక్కటి పంపించి సీసాలోపల అమర్చుతారు. అనంతరం సీసాలోనే బొమ్మలకు రంగులు వేస్తారు. ఈ విధంగా ఒక బొమ్మను తయారు చేయాలంటే సుమారు 20 రోజుల నుంచి నెల రోజుల సమయం పడుతుంది. పోతులూరిచారి ఇప్పటి వరకు ఎన్టీఆర్, నెహ్రూ, ఇందిరాగాంధీ, గాంధీజీ, తెలంగాణ తల్లి, చార్మినార్, తాజ్‌మహల్, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, శ్రీరాముడు, సీత, శివుడు, ఏసుక్రీస్తు, సాయిబాబా, వివేకానందుడు, బుద్ధుడు, మదర్‌థెరిస్సాతో పాటు మరికొందమంది బొమ్మలను కలిపి సుమారు 40 వరకు తయారు చేశారు.



గాజుసీసాల్లో అమర్చిన వివిధ నాయకుల ప్రతిమలు



పోతులూరిచారి గాజుసీసాల్లో అమర్చిన వివిధ దేవతామూర్తులు

పోతులూరిచారికి ప్రశంసలు

పోతులూరిచారి తయారు చేసిన బొమ్మలను 1994లో సెప్టెంబరు 17న హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మ్యూజియంలో ఏర్పాటుచేసిన శిల్పహస్తకళా ప్రదర్శనలో ప్రదర్శించారు. ఆ బొమ్మలకు అవార్డులకు అందుకున్నారు. అంతేకాకుండా 2015 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కళాకారులకు అందజేసే అవార్డును సూర్యాపేటలో పోతులూరిచారికి అందించారు.


కళాకారులను ప్రోత్సహించాలి



సమాజంలో వైవిధ్యమైన పనులు చేసినప్పుడే గుర్తింపు లభిస్తుంది. అందరిలా కాకుండా ఒక గుర్తింపు పొందిన వ్యక్తిలా ఉండాలనేది నా కోరిక. బొమ్మలను తయారు చేసి సీసాలో అమర్చడం కష్టం. ప్రభుత్వం హస్తకళలను గుర్తించి కళాకారులను ప్రోత్సహించాలి.

కూరెళ్ల పోతులూరిచారి, సూర్యాపేట.

కబ్జాల పాలైన కాల్వ



- ఆనవాళ్లు కోల్పోయిన డీ4హెచ్ హైలెవల్ కాల్వ
- కాపాడాల్సిన రైతులే కబ్జా
- సాగు నీరు రాక అగచాట్లు
- పాతికేళ్లుగా నీటి కోసం రూ.లక్షలు ఖర్చు

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నుంచి నేరుగా సాగు నీరు కోసం ఏర్పాటుచేసిన కాల్వ ఇది. అటువంటి కాల్వను చుట్టూ ఉన్న రైతులు ఆనవాళ్లు లేకుండాచేశారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన వారే కబ్జాకు పాల్పడ్డారు. పంట పొలాలకు సాగు నీరు లేకుండా పోవడంతో ప్రస్తుతం బోర్ల కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. పాతికేళ్లుగా సాగుతున్న నిర్వాకం ఇది. నాలుగు కిలోమీటర్లకు పైగా ఉండాల్సిన కాల్వ ప్రస్తుతం కిలోమీటర్‌కు పరిమితమైంది. అయినప్పటికీ ఎన్నెస్పీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని చేతులు దులుపుకుంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-త్రిపురారం)

నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం ముకుందాపురం సమీపంలో ముదిమాణిక్యం మేజర్ పక్కన డీ4 హెచ్ హైలెవల్ తూమును ఏర్పాటుచేశారు. దీనిని స్థానికంగా నక్కల కాల్వ అని పిలిచేవారు. గతంలో ఈ కాల్వ సమీపంలో నక్కల సంచారం అధికంగా ఉండటంతో ఈ పేరు వచ్చిందని రైతులు చెబుతున్నారు. 1.219 వెడల్పుతో 4.694 కిలోమీటర్ల పొడవున్న ఈ కాల్వ పరిధిలో ముకుందాపురం, త్రిపురారం, బెజ్జికల్ గ్రామాలు ఉన్నాయి. 7.56 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన కాల్వ కింద 484 ఎకరాలు ఆయకట్టును ఉండేది. ప్రధాన కాల్వకు నీటి విడుదల జరిగినపుడు ఈ కాల్వకు పుష్కలంగా నీరు విడుదల జరిగేది. వానాకాలం, యాసంగి సీజన్లలో వరి పంట సాగు చేసేవారు. ఏమాత్రం నీటి కొరత ఉండేది కాదు. 1965 నుంచి సుమారు 2000 వరకు కాల్వ సజీవంగానే ఉంది.

కన్నీళ్లే మిగిలాయి

సాగర్ కాల్వ నుంచి నక్కలకాల్వ కిలోమీటర్ పరిధి తర్వాత అన్యాక్రాంతం కావడంతో ఆయకట్టు పరిధిలోని భూములు పడావుపడ్డాయి.. కాల్వ పునరుద్ధరణ జరగలేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి పాతికేళ్లుగా బోరుబావులు ఏర్పాటుచేసుకున్నారు. నీటి పారుదల లేకపోవడంతో ఈ ప్రాంతంలో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటాయి. భారీ వర్షాలు కురిస్తే మినహా సాగు నీటి లభ్యత చాలా కష్టంగా మారింది. కరువు పరిస్థితుల సమయంలో తరుచూ పంటలు ఎండిపోవడం ఈ ప్రాంతంలో సర్వసాధారణం. చాలామంది రైతులు ఆక్రమించిన కాల్వలోనే బోర్లు వేశారు. బావులు ఏర్పాటు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఉన్న కాల్వలను కబ్జా చేసి నీటి కోసం వెంపర్లడుతున్నారు. ఎవరికి వారు ముందు వాళ్ల కాల్వను ఆక్రమించారు, అందుకే మేం కాల్వ కలుపుకున్నాం అంటూ కబ్జాకు పాల్పడ్డారు. కొంతమంది స్థానికులు కాల్వ పునరుద్ధరణకు ముందుకు కదిలినప్పటికీ రైతుల నుంచి సహకారం లభించలేదు. కాల్వ ఏళ్ల తరబడి ఆక్రమణకు గురై చరిత్రలోకి కలిసిపోతున్నా నీటి పారుదల శాఖ అధికారులకు మాత్రం ఇవేమీ కనిపించడం లేదు. ఇప్పటివరకు ఈ కాల్వ గురించి ఇన్నేళ్లలో ఏఅధికారి స్పందించలేదు. కనీసం పర్యవేక్షణ లేదు. కాల్వను కబ్జా చెర నుంచి విడిపించి, పంట పొలాలకు నీటిని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాల్వ ఆక్రమణలపై ఎన్ఎస్‌పీ, జేఈ విశాల్‌కుమార్‌ను స్పందిస్తూ కాల్వ ఆక్రమణలపై రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదు తమకు అందలేదన్నారు.

సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్నాం.



పాతికేళ్ల క్రితం వరకు నక్కల కాల్వకు పుష్కలంగా నీరు వచ్చేది. తరువాత కాలంలో భూముల ధరలు పెరిగి కాల్వను ఆక్రమించడం మొదలైంది. ప్రస్తుతం కాల్వ మొదటిలో కిలోమీటరు మాత్రమే కాల్వ మిగిలింది. ఆక్రమణదారులను ప్రశ్నిస్తే ఘర్షణలకు దిగుతున్నారు. ఈ కాల్వ పరిధిలో నాకు రెండున్నర ఎకరాల పొలం ఉంది. సాగు నీరు రాక లక్ష రూపాయలు ఖర్చు చేసి బావి తీయించా. చుట్టుప్రక్కల రైతులు విపరీతంగా బోర్లు వేయడంతో బావి ఎండింది. మరో లక్ష వెచ్చించి మూడు బోర్లు వేయించినా చుక్క నీరు రాలేదు. భారీగా నష్టపోయా. ఈ పరిస్థితుల్లో పంటలు పండించడం చాలాకష్టంగా మారింది. వర్షాలు బాగా పడినప్పుడే సాగు చేస్తున్నాం. కాల్వ పునరుద్ధరణకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

- సయ్యద్, రైతు, త్రిపురారం

భూముల ధరలు పెరిగి

పంటలు పుష్కలంగా పంటలు పండటంతో భూముల ధరలకు క్రమేపీ రెక్కలు వచ్చాయి. అదే సమయంలో పలు కారణాలతో కాల్వకు నీటిరాక నిలిచిపోయిన సందర్భంలో కాల్వ చుట్టూపక్కల రైతులు కొద్దికొద్ది మేర ఆక్రమణలకు పాల్పడటం మొదలుపెట్టారు. అప్పటి నుంచే క్రమేపి కాల్వను ఆక్రమిస్తూ పంట భూములుగా మార్చేశారు. ప్రస్తుతం ముకుందాపురం పరిధి వరకు సుమారు కిలోమీటర్ మాత్రమే కాల్వ మిగిలి ఉంది. సాగు నీరు అక్కడి పంట పొలాల వరకు వస్తుంది.. త్రిపురారం, బెజ్జికల్ పరిధిలో సుమారు 4 కిలోమీటర్లు కాల్వను ఆనవాళ్లు లేకుండా కబ్జా చేశారు. కాల్వ ఏర్పాటు సమయంలో ప్రభుత్వ పరిహారం అందించినప్పటికీ ఆక్రమణలు జరిగాయి.

బురిడీ కొట్టించబోయి..
బుక్ అయ్యాడు

పోలీస్‌వాహనం పేరుతో ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే డ్రైవింగ్

మిర్యాలగూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పోలీసులను బురిడీ కొట్టించబోయి ఓ కారు డ్రైవర్ అడ్డంగా బుక్ అయ్యాడు. పోలీసులకు చెందిన వాహనంగా చెప్పుకుంటూ ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే ట్యాక్సీ నడుపుతున్న వ్యక్తిని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డీఎస్పీ పట్టుకుని చీటింగ్ కేసు నమోదుచేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 6 శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వినుకొండకు ఏపీ27ఏపీ 6996 నెంబర్ గల ఇన్నోవా కారులో ఇద్దరు పిల్లలతో కలిసి ఓ కుటుంబీకులు ప్రయాణిస్తున్నారు. ఆ వాహనాన్ని డ్రైవర్ శివంకర సాయిప్రసాద్ దామరచర్ల మండల కేంద్రం మీదుగా పోలీస్‌సైరన్‌తో వాహనాన్ని వేగంగా నడుపుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో వాడపల్లి చెక్‌పోస్ట్ వైపు వెళ్తున్న మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు వాహనం అదే రూట్‌లో ప్రయాణిస్తోంది. పోలీస్‌సైరన్‌తో వెళ్తున్న వాహనం ముందు వెనకా ఎస్కార్ట్ వాహనాలు లేకపోవడం, అదేపనిగా సైరన్ మోగిస్తూ వెళ్తుండటంతో అనుమానించిన డీఎస్పీ ఇన్నోవా కారును ఓవర్‌టేక్ చేసి ఆ వాహనాన్ని వాడపల్లి చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేశారు. డ్రైవర్ శివశంకర్‌ను పిలిచి వాహనం ఎవరిది, ఎక్కడకు వెళ్తుందని ఆరాతీశారు. వెంటనే డ్రైవర్ తడుముకోకుండా ఇది వినుకొండ ఎస్ఐ వెహికిల్, కారులో సీఐ ఫ్యామిలీ ప్రయాణిస్తుందని చెప్పినట్లు సమాచారం. అనంతరం అందులో ప్రయాణిస్తున్న వ్యక్తిని డీఎస్పీ పిలిపించి విచారించారు. తాను, పిల్లలు యూకేలో ఉంటున్నామన్నారు. వినుకొండలో సొంత ఇంటికి వెళ్లడం కోసం ట్యాక్సీ మాట్లాడమని కుటుంబీకులకు చెప్పడంతో రూ.11 వేలకు కిరాయి మాట్లాడి ఈ వాహనాన్ని ఎయిర్‌పోర్ట్‌కు పంపినట్లు తెలిపాడు.

డ్రైవర్‌ను తిరిగి పోలీస్‌లు ప్రశ్నించగా వాహనానికి ఆర్సీ, అతడికి డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేనట్లు తెలిసింది. వెంటనే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అరగంటలో మరో వాహనాన్ని రప్పించి ఇన్నోవాలో ప్రయాణిస్తున్న వారిని క్షేమంగా వినుకొండకు పంపించినట్లు తెలిసింది. అందుకు ఆ కుటుంబీకులు తెలంగాణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం ఈ విషయమై వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇన్నోవా కారు డ్రైవర్ శివంకర సాయిప్రసాద్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

శ్రీనివాసాచార్యులకు కన్నీటి వీడ్కోలు

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ వేణుగోపాల స్వామి ఆలయ స్థానాచార్యులు, సంగీత విద్వాంసులు ముడుంబై శ్రీనివాసచార్యులకు శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ రాధికాఅరుణ్‌కుమార్, మాజీ ఎంపీపీలు గూడెపు శ్రీను, కొండానాయక్, కాంగ్రెస్ నాయకులు గంజి శివకుమార్, పూర్ణ, బెల్లంకొండ గురవయ్యగౌడ్, బచ్చలకూరి బాబు, సుబ్బారావు, కోటేశ్వరరావు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియాలు పూర్తయ్యాయి.



శ్రీనివాసచార్యులు మృతదేహానికి పూలమాలలు వేస్తున్న వివిధ పార్టీల నాయకులు

టీటీఏ వేడుకల చైర్మన్‌గా డాక్టర్ నరసింహారెడ్డి



మఠంపల్లి, జూన్ 7(ఆంధ్రజ్యోతి) : ఆమెరికాలోని తెలంగాణ వాసులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 501(సి) జాతీయ సేవాసంస్థ (టీటీఏ) దశమ వార్షికోత్సవ కమి టీ చైర్మన్‌గా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై డాక్టర్ తొంతిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి నియ మితులయ్యారు. టీటీఏ స్థాపించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా డిసెంబరులో హైదరాబాద్‌లోని శిల్పకళ వేదికలో నిర్వహి ంచే ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నూతన చైర్మన్‌గా నియమితులైన నరసింహారెడ్డి గతంలో ఇదే అసోసియేషన్‌కు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలం దిం చారు. తమ కమిటీతో పాటు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్లు, 200 మందికిపైగా సభ్యులు భారత దేశంలో సేవా డేస్ కార్యక్రమాలునిర్వహించడంతో పాటు వార్షికోత్సవాలను పెద్దఎత్తున జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన శనివారం విలే కరులకు తెలిపారు. ఇప్పటివరకు స్వదేశంతో పాటు ఆమెరికా చేపట్టిన సేవా కార్యక్రమాలకు ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు.

మహిళను కాపాడిన డయల్-100 కాల్

మిర్యాలగూడ అర్బన్ / హుజూర్‌నగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేయబోయిన మహిళను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు సురక్షితంగా కాపాడారు. మిర్యాలగూడ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం ఈ సంఘటన జరిగింది. టూటౌన్ సీఐ సోమనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన రమావత్ శ్రీలత టైలర్‌గా పనిచేస్తోంది. గత కొంతకాలంగా తలెత్తిన కుటుంబకలహాలతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు సిద్ధపడినట్లు సీఐ తెలిపారు. రైలు పట్టాలపై సంచరిస్తున్న మహిళ గుర్తించిన ఓ వ్యక్తి డయల్-100కు ఫోన్‌చేసి సమాచారమిచ్చాడు. దీంతో స్పందించిన మిర్యాలగూడ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందాపురానికి చెందిన పాలడుగు ధనుంజయ్, హోంగార్డు నాగరాజును అప్రమత్తం చేసి రైల్వేట్రాక్ వద్దకు పంపారు. అక్కడే ఉన్న మహిళకు నచ్చజెప్పి సురక్షితంగా కాపాడి స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం కుటుంబసభ్యులకు సమాచారమిచ్చి కౌన్సిలింగ్ చేసి మహిళను అప్పగించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి నిండు ప్రాణాలు కాపాడిన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాగా మహిళను కాపాడేందుకు సమయస్ఫూర్తితో వ్యవహరించిన కానిస్టేబుల్, హోంగార్డులను డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐ సోమనర్సయ్య, ఎస్ఐ రాంబాబు అభినందించారు.



రైల్వేట్రాక్‌పై మహిళను కాపాడుతున్న కానిస్టేబుల్ ధనుంజయ్

రేకులషెడ్ పైనుంచి పడి యువకుడు మృతి



రఘువరన్(ఫైల్)

కట్టంగూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలో రేకులషెడ్ పైనుంచి పడి యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పామనగుండ్ల గ్రామశివారులోని టీమేజ్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి రఘువరన్(28) ఐదేళ్లుగా బైండింగ్ మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులకు వెళ్లిన ఆయన 9.45 సమయంలో తనకు సంబంధం లేని పనిచేయాలని యాజమాన్యం ఆదేశించడంతో ఇద్దరు కార్మికులతో కలిసి రేకులషెడ్డుపై ఉన్న వెంటిలేషన్ రేకులు శుభ్రం చేస్తున్నాడు. ఇదే క్రమంలో రేకు విరిగి కిందపడిపోవడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన తోటి కార్మికులు నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రఘువరన్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ కుటుంబ సభ్యులు కంపెనీ ఎదుట ఉన్న హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. రఘువరన్ తల్లి లక్ష్మి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. మృతుడికి భార్య ఉంది.

18 గోవుల పట్టివేత

చింతపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న 18 గోవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి నుంచి హైదరాబాద్‌కు వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. గోవులను చింతపల్లి మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా ఆలయంలో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

శంకుస్థాపనలకే సీఎం శంకుస్థాపనలు

బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి



గుట్టలో విలేకరులతో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : ఆలేరు నియోజకవర్గంలో గతంలో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి శంకుస్థాపనలు చేసి పరువు తీసుకున్నారని బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంధమల్ల రిజర్వాయర్ కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమేనన్నారు. ఆలేరు ప్రజలు అల్లాడుతుంటే సాగునీరు కోసం మాజీ సీఎం కేసీఆర్ 2015లో రిజర్వాయర్‌ను ప్రతిపాదించారన్నారు. అయితే సామర్థ్యం ఎక్కువగా ఉందని తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందన్నారు. 2018లో గంధమల్ల సామర్థ్యం 1.14కు తగ్గించి టెండర్లు పిలిచామని గుత్తా అమిత్‌రెడ్డికే కాంట్రాక్టు దక్కిందని దాంతో పనులు ప్రారంభించారని తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మెడికల్ కళాశాల నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.182కోట్లు మంజూరు చేయగా అప్పటి మంత్రి హరీష్‌రావు భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేశారని గుర్తుచేశారు. కొలనుపాక-కాల్వపల్లి లెవల్ బ్రిడ్జి కోసం అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారని అదే బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మళ్లీ శంకుస్థాపన చేశారని, ఇలా శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా చేశారన్నారు. యాదాద్రి ఆలయ గోపురానికి ఈసం బంగారం కూడా సీఎం ఇవ్వలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ప్రధానకార్యదర్శి కసావు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధబీరయ్య, జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్యగౌడ్, తోటకూరి బీరయ్య, పేరబోయిన సత్యనారాయణ, మాటూరి బాలయ్యగౌడ్, బట్‌రాజ్, బండి వాసు, కొన్యాల నర్సింహారెడ్డి, గడ్డం చంద్రంగౌడ్, వాసం రమేష్, వీరేష్ పాల్గొన్నారు.

కాల్వలు పూర్తి చేయకుండా గంధమల్ల ఎలా?

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్



గుట్టలో విలేకరులతో మాట్లాడుతున్న ఊట్కూరి అశోక్‌గౌడ్, నాయకులు

యాదగిరిగుట్ట రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన సబ్ కెనాల్ ఎనిమిది కిలోమీటర్ల కాల్వ పనులు పూర్తి చేయకుండా గంధమల్ల రిజర్వాయర్ ఎలా నిర్మాణం చేయిస్తావని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ప్రశ్నించారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుట్టినరోజున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలు తప్ప చేసేదేమీ లేదన్నారు. గతంలో ఆలేరును సబ్ డివిజన్ చేస్తానని, రఘునాథపురం గ్రామాన్ని మండలకేంద్రంగా మార్చుతానని చెప్పి అయిలయ్య ఆ అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లకపోవడం ప్రజలను మోసం చేసేలా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికి సంక్షేమ పథకాల ఆశతో వారిని మభ్యపెడుతున్నారే తప్ప వాటితో ఒరిగేదేమీలేదన్నారు. గతంలో మూసీ ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చిన సీఎం ఇప్పటి వరకు తట్టెడు మట్టిసైతం తీయలేదన్నారు. ఉపాధికూలీలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల మహిళలను బెదిరించి తీసుకెళ్లి సభ సక్సెస్ అయ్యిందని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. గంధమల్ల ప్రాజెక్టు కోసం భూసేకరణ జరుగలేదని, భూనిర్వాసితులకు ఎలాంటి పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టపై జరుగుతున్న అవినీతిని అరికట్టలేని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రూ.100కోట్లతో అభివృద్ధి చేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, దొమ్మాట ప్రభాకర్, నల్ల వాసుదేవరెడ్డి, మందోజు నరేష్, సుడుగు రాజిరెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్, నల్ల వెంకట్‌రెడ్డి, బొమ్మగాని రాజమణి, కర్రె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను తిట్టడానికే సీఎం ఆలేరు సభ



నార్కట్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఆలేరులో జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సభ మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టడానికే నిర్వహించినట్లుగా ఉందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎద్దేవా చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ స్వాగతం పలికిందన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విషయంలో వెంటనే విమర్శలకు పోకుండా ప్రభుత్వానికి తమ పార్టీ నేత కొంతసమయం కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ పాలన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను తిట్టేందుకే అధికారంలోకి వచ్చినట్లుగా ఉందన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణా సమాజాన్ని ఒక్కటి చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్‌ను అకారణంగా ఇష్టానుసారంగా తిట్టడాన్ని రేవంత్‌రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులే ప్రజలను రెచ్చగొట్టి ప్రాజెక్టులను అడ్డుకున్నారని చిరుమర్తి ఆరోపించారు. ఇపుడేమో వాళ్లే మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్ లేకుండా గంధమల్ల రిజర్వాయర్‌కు నీళ్లు రావని కాంగ్రెస్ నేతలు గ్రహించాలన్నారు. రూ.182 కోట్లతో గుట్టలో మెడికల్ కళాశాలకు తమ ప్రభుత్వంలోనే అప్పటి మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారని చెప్పారు. రుణమాఫీ పూర్తిగా ఇవ్వకపోవడంతోనే ఆలేరు సభకు రైతులు రాలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, చిరుమర్తి యాదయ్య, దుబ్బాక శ్రీధర్, కర్నాటి ఉపేందర్, పక్కీర్ సత్తిరెడ్డి, జినుకల కార్తీక్ లు ఉన్నారు.

సాగుకు ఆయకట్టు సిద్ధం
ఆధునికీకరణే ఆలస్యం



నాగార్జునసాగర్ ఆయకట్టు వానాకాలం సీజన్ సాగుకు సిద్ధమవుతోంది. నెల రోజుల ముందే నీళ్లు ప్రాజెక్టుకు రావచ్చని నీటిపారుదల రంగ నిపుణులు భావిస్తున్నారు. ఈ తరుణంలో కాల్వల పరిస్థితిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కాల్వల ఆధునికీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2024లో పూర్తికావాల్సిన పనులు సగం మేర కూడా చేయకుండా చేతులెత్తేశారు. దీంతో ప్రభుత్వం 2026 మార్చి వరకు అగ్రిమెంట్ పొడిగించింది. అయినా పనుల్లో వేగవంతం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండువారాల కిందట ముక్త్యాల బ్రాంచ్ పరిధిలో నామమాత్రంగా పనులు ప్రారంభించారు. అయితే యాసంగి పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి ఉంటే ఇప్పటికే లైనింగ్ పనులు సగం పూర్తయ్యేవంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి - హుజూర్‌నగర్)

హుజూర్‌నగర్ ప్రాంతంలో పనులు చేయాల్సిన ప్రధానమైన ముక్త్యాల బ్రాంచ్ కాల్వ

» ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులు సాగదీత
» వచ్చే మార్చికి గడువు పొడిగింపు

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టు ఆధునికీకరణ ఆగమ్యగోచరంగా మారింది. మొదటిజోన్ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులు మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా మారాయి. 50 కిలోమీటర్ల మేర పనులకు రూ.185 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. 2022లో పనులు ప్రారంభించినా నేటికీ సగం పనులు కూడా పూర్తికాలేదు. దీంతో ప్రభుత్వం 2026 మార్చి నాటికి గడువు పొడిగించింది.

మునగాల హెడ్‌రెగ్యులేటర్ 0 నుంచి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ సుమారు 50 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 20 రోజుల కిందట 0 కిలోమీటర్ వద్ద ఆధునికీకరణ పనులు ప్రారంభించినా నత్తనడకన సాగుతున్నాయి. అదేవిధంగా 2023 -24లో 15 కిలోమీటర్ నుంచి 20 వరకు, 22 నుంచి 29 వరకు సుమారు 12 కిలోమీటర్ల పను లు చేశారు. ఈ కాల్వ కింద సుమారు 1.15 లక్షల ఎకరాల ఆయకట్టును ప్రభుత్వం స్థిరీకరించింది. కానీ 70 వేల ఎకరాలకు మించి ఏనాడూ సాగులోకి వచ్చిన దాఖలా లేదని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.

చివరి భూములకేవీ నీళ్లు

40శాతం భూములు ఆయకట్టు చివరలోనే ఉన్నాయి. ముక్త్యాల బ్రాంచ్ కాల్వ ముక్త్యేశ్వరపురం వరకు విస్తరించి ఉన్నా అక్కడి భూములకు నేటికీ చుక్కనీరు అందలేదు. ఇక మట్టపల్లి, గుండ్లపల్లి, చింతిర్యాల మేజర్ల చివరి భూములకు అదే పరిస్థితి నెలకొంది. మేళ్లచెర్వు మండలం వరకు నీళ్లు వెళ్తున్నా చివరి భూముల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

అక్కడక్కడ పనులు

లింగగిరి మేజర్ కింద 6,500 ఎకరాలు, ముక్త్యేశ్వరం మేజర్ కింద 10వేల ఎకరాలు, మట్టపల్లి మేజర్ కింద 20వేల ఎకరాలు, చింతిర్యాల మేజర్ కింద 33 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణం ఉండగా ఆయా మేజర్ల పరిధిలో ఆధునికీకరణ పనులు ప్రారంభం కాలేదు. ఎంబీసీ బ్రాంచ్‌కు అనుసంధానంగా ఉన్న లింగగిరి 0 నుంచి 9 కిలోమీటర్ల వరకు పనులు చేయాల్సి ఉంది. ఈ మేజర్ పరిధిలో 6వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. చింతిర్యాల మేజర్ పరిధిలో బుగ్గమాదారం, రేవూరు ప్రాంతాల్లోని మైనర్లకు మాత్రమే పనులు చేస్తున్నారు. ప్రధాన మేజర్ పనులను వదిలేశారు. ఇదిలా ఉండగా ముక్త్యేశ్వరం పరిధిలోని సుమారు 10వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉండగా ఇక్కడ ఎలాంటి పనులు చేపట్టలేదు. గుండ్లపల్లి మేజర్ పరిధిలోని 2వ కిలోమీటర్ నుంచి 8వ కిలోమీటర్ వరకు పనులు చేపట్టలేదు.

వృథా అయిన వేసవి కాలం

సాగర్ ఆయకట్టు కాల్వల ఆధునికీకరణకు వేసవి అనువైనం కాలం. ఈ 60 రోజులను కాం ట్రాక్టర్లు వృథా చేశారు. పనులు వేగవంతం చే యాలని ప్రభుత్వం ఆదేశించినా పనుల్లో పురోగతి కనిపించడంలేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. యాసంగి సీజన్ మార్చిలోనే పూర్తి కాగా ఏప్రిల్, మే నెలల్లో కాంట్రాక్టర్లు పనులు చేపట్టలేదు. దీంతో పనులు చేసేందుకు అనువైన 60 రోజుల సమయం వృథా అయింది. ఇదిలా ఉండగా ఇంతకాలం సమయం వృథా చేసిన కాంట్రాక్టర్లు వానాకాలం సీజన్ ముంచుకొస్తున్న తరుణంలో పను లు ప్రారంభించడంపై రైతుల నుంచి సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఏళ్ల కొద్దీ పనులు సాగదీస్తుండటంతో ఆయకట్టు పరిధిలోని ప్రతీ ఎకరాకు నీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతోంది. సకాలంలో నిధులు మంజూరు చేసినా కాల్వల లైనింగ్, బెడ్ నిర్మాణ పనులు పూర్తిచేయకుండా కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పనులు వేగవంతం చేయాలి



ఎంబీసీ కెనాల్ పరిధిలో ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలి. పనుల్లో పూర్తి నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలి. అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలి. గత ఏడాది సెప్టెంబరు 1న కురిసిన భారీ వర్షాలకు పనుల్లో డొల్లతనం బయటపడింది. అది పునరావృతం కాకుండా చూడాలి.

- రాం కిషోర్, ఎన్నెస్పీ ఈఈ

వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిధిలో ఆధునికీకరణ పనులు వచ్చే ఏడాది మార్చి వరకు పూర్తి చేస్తాం. పనుల వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించాం. ఎంబీసీ జీరో నుంచి చింతిర్యాల మేజర్ చివరివరకు పనులు చేయాల్సి ఉంది. మొత్తంగా 50 కిలోమీటర్ల మే ర పనులకు ప్రభుత్వం రూ.185 కోట్లు మంజూరు చేసింది. హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో 13 కిలోమీటర్ల పనులు గత ఏడాది పూర్తి చేశాం.చింతిర్యాల మేజర్ పరిధిలో కొన్ని పనులు ప్రారంభించాం.

రాంకిషోర్, ఎన్నెస్పీ ఈఈ



భూసేకరణే ప్రధాన సమస్య

(5వ పేజీ తరువాయి)

పరిధిలోని కేశ్యతండా, మర్లపాడుతండాలకు సంబంధించి పునరావాసకేంద్రాలను తొలుత సిద్ధాపురం వద్ద ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తే అందుకు నిర్వాసితులు అంగీకరించకపోవడంతో ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు సమీపంలో ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా మూడు ముంపు తండాలకు పునరావాస కాలనీలు, ప్యాకేజీలపై నిర్వాసితులతో చర్చించి తుదినిర్ణయం తీసుకుంటే తప్ప నిర్వాసితుల సమస్య పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా ఈ ప్రాజెక్టు కింద అంతర్భాగమైన పెండ్లిపాకల రిజర్వాయర్ ఎత్తుపెంపు చేపడితే నిర్వాసితులయ్యే మూడు గిరిజనతండాల వాసులకు నిర్వాసిత ప్యాకేజీ ఖరారు చేయాల్సి ఉండగా, భూముల కోల్పోతున్న జాన్‌తండా వాసులు తాము భూములను ఇచ్చేది లేదని ఆందోళనలకు దిగుతుండడం గమనార్హం.

డిండి ఎత్తిపోతల కింద పరిస్థితి ఇలా..

డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలో 66.300 కిలోమీటర్ల ప్రధాన కాల్వతో పాటు, సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి ఆఫ్‌లైన్ రిజర్వాయర్ల నిర్మాణాలు, ప్రస్తుతమున్న డిండి ప్రాజెక్టు ఎత్తుపెంపు పనులు, ఉల్పర బ్యారేజీ సహా, ఎర్రవల్లి-గోకారం, కిష్టరాంపల్లి, శివన్నగూడెం ఆన్‌లైన్ రిజర్వాయర్ల పనులు చేపట్టారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆమనగల్లు మండలంలో ఇర్విన్ వద్ద ప్రతిపాదించిన మరో ఆన్‌లైన్ రిజర్వాయర్‌ని ప్రజలు వ్యతిరేకించడంతో ఆ పనులు ఆపేశారు. ప్రధాన కాల్వతో పాటు, అన్ని రిజర్వాయర్లకు కలిపి ఇర్విన్ మినహాయిస్తే దాదాపు 16,389 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇప్పటివరకు 12,317 ఎకరాల భూమిని మాత్రమే సేకరించారు. ఇంకా 4,072 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ భూమితో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాలోని గోకారం-ఎర్రవల్లి రిజర్వాయర్ కింద నిర్వాసితులయ్యే ఎర్రవల్లి, ఎర్రవల్లి తండాలకు చెందిన గ్రామస్తులకు, నల్లగొండ జిల్లాలో కిష్టరాంపల్లిలో నిర్వాసితులయ్యే నాంపల్లి మండలం లక్ష్మణపురం, చింతపల్లి మండలం ఈదులగూడెం గ్రామస్తులకు, శివన్నగూడెం రిజర్వాయర్‌తో నిర్వాసితులయ్యే చర్లగూడెం, నర్సిరెడ్డిగూడెం, వెంకెపల్లి, వెంకెపల్లి తండాల నిర్వాసితులకు సంబంధించి 1,899 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉండగా, ఇప్పటివరకు ప్యాకేజీలు కుదరకపోవడంతో సదరు నిర్వాసితుల ఆందోళనలు కొనసాగుతున్నాయి.

యాదవ కళాకారులకు గుర్తింపేదీ..?



పండుగ వద్ద పటం వేస్తున్న కళాకారుడు (ఫైల్)

వారు గ్రామీణ యాదవ కళాకారులు. తమ కున్న కళానైపుణ్యంతో గ్రామాల్లో యాదవ కులస్థులు తమ ఇళ్లలో పండుగలు జరుపుకునే సమయంలో కథలు చెబుతూ జీవనం సాగిస్తారు. కానీ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆ కళకు ఆదరణ తగ్గడంతో పాటు జీవనంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. అయితే ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి -తిరుమలగిరి రూరల్)

తిరుమలగిరి మండలం మామిడాల గ్రామంలో 3,తుంగతుర్తి మండలం వెంపటిలో 3, నాగారం మండలం వర్థమానుకోటలో 2, నూతనకల్‌మండలం మిర్యాలలో5, సూర్యాపేట జిల్లా కేంద్రంలో 5 కుటుంబాల వారు దాదాపుగా జిల్లా వ్యాప్తంగా 50 మంది యాదవులు కులస్థు లు. వీరు యాదవులు గ్రామాల్లో, ఇళ్లలో పండుగలు చేసుకునే సమయంలో కథలు చెప ్తూ దాదాపుగా 60 ఏళ్లు జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి వ్యవసాయం లేక మొదటి నుంచి యాదవుల కథలైన పోతరాజు, పెద్దిరాజు, శ్రీ కృష్ణ జననం,కౌంసంసంర్థన కాటమరాజు, ఆవుల మేపు ల కథ, గంగ తర్క వాదం లాంటి కథలు చెప్పి యాదవుల వద్ద నుంచి పైకం తీసుకొని జీవించేవారు. క్రమంగా అది తగ్గిపోయింది. ఇప్పుడు యాదవుల పండుగలైన లింగమంతుల జాతర సందర్భంగా సౌండమ్మ, ఎలమంచమ్మ అనే పం డుగలు ఎవరైతే యాదవులు చేస్తారో వారి ఇంటివద్ద చెప్పి వారు ఇచ్చిన డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఈ పండుగలు వేసవికాలంలో మాత్రమే జరుపుకోవడం వల్ల, మిగిలిన సమయంలో ఎలాంటి పనులు లేక అవస్థ లు పడుతున్నారు. వీరి జీవితం అంతా ఎండాకాలంపండుగలు జరిపి వర్షాకాలం అంతా సం పాదించిన డబ్బుతో జీవితం కొనసాగిస్తున్నారు.

ఎవరూ పట్టించుకోలేదు



నాకు 80 సంవత్సరాలు. 60 ఏళ్లుగా కథలు చెప్పుకొనే జీవిస్తున్నా. గతంలో కళాకారుల పిం ఛన్ ఇస్తామన్నారు. కానీ ఇప్పటివరకు ఏమి లేదు. మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వమైనా మాకు పెన్షన్ ఇచ్చి, బస్‌పాస్‌లు, ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాం.

- తండు భిక్షం, మామిడాల.

ప్రభుత్వం ఆదుకోవాలి



మేము ఎర్రగొల్లలం. వేసవి కాలంలో యాదవులు ఇళ్లలో జరుపుకునే పండుగలకు కథలు అంతా చెప్పడానికి ఇంటిని వదిలి వెళ్లి 4 నెలల తర్వాత తిరిగి వస్తాం. అట్టి డబ్బుతో వర్షాకాలం అంతా జీవిస్తాం. మాకు భూములు లేవు. ప్రభుత్వం భూమి ఇప్పించి, పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

- తండు కృష్ణమూర్తి, మామిడాల

ప్రభుత్వాలు మారినా మారని బతుకులు

మాకథలు రవీంద్రభారతి, శిల్పారామంలోనూ ప్రదర్శించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకుల్లో మార్పు లేదని యాదవ కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం కళాకారులకు పెన్షన్ ఇస్తామని ప్రకటించినా అవి మా వరకు రాలేదని, గత ప్రభుత్వ హయాంలో బీసీ కమిషన్ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ వచ్చి మా ఇంటి పరిస్థితులు చూసి కథ చెప్పించుకొని వెళ్లినా ఫలితం లేదని పేర్కొన్నారు. ఇంత కాలం పండుగలతో కాలం వెల్లదీసినా రానున్న కాలంలో మా జీవనం గడవడం ఇంకా కష్టతరం అవుతుందనిపిస్తోందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం గడుపుతున్నాము. మా వంటి కళాకారులకు పెన్షన్, బస్‌పాస్, ఇందిరమ్మ ఇంటిని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	511.60 అడుగులు
టీఎంసీలు	134.4032
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	900 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	900 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	24.96 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	640.30 అడుగులు
టీఎంసీలు	3.28
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	222.68క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	87.88క్యూసెక్కులు

సాగు సలహాలకో యాప్

గతంలో రైతులు పంటలకు వచ్చే తెగుళ్ల నివారణ, పంటల సాగులో సూచనలు, సలహాల కోసం వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ప్రస్తుత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వ్యవసాయానికి సాంకేతి కత జోడించడంతో రైతుల సమస్యలు చిటికెలో పరిష్కా రమవు తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ సంస్థ రూపొందించిన 'ప్లాం టిక్స్' యాప్ చీడపీడల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

- (ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

» ప్లాంటిక్స్ యాప్‌ను రూపొందించిన ఇక్రిశాట్
» చీడపీడల ఫొటో పంపితే క్షణాల్లో నివారణకు సూచనలు
» ఉపయోగకరంగా ఉందంటున్నరైతులు



చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు జగమంతా కనుపిస్తుంది. ఇప్పుడు ఏ సమాచారం కావాలన్నా గూగుల్‌లో సంబంధిత యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుని వెతకడమే. గతంలో రైతులు పంటలకు వచ్చే తెగుళ్ల నివారణ, పంటల సాగులో సూచనలు, సలహాల కోసం వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేది. వారు అందుబాటులో ఉండేవారు కాదు. దు కాణాలకు వెళ్లి పంట తెగులు లక్షణాలు చెబితే వ్యా పారి ఇచ్చింది తెచ్చి పిచికారీ చేస్తే తగ్గితే అదృష్టం, తగ్గకుంటే దురదృష్టం అన్నట్టుగా ఉండేది. ఇప్పుడు ఆ దుస్థితికి చెక్ పెట్టేలా పంటల సాగులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపేలా ఓ యాప్ అందుబాటులోకి వచ్చింది. పంటతెగుళ్లకు సంబంధించిన ఫొటో తీసి పంపితే చాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను క్షణాల్లో చూపిస్తుంది. మీ స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్ ఉంటే వ్యవసాయ శాస్త్రవేత్త మీదగ్గర ఉన్నట్టే...

'ఇక్రిశాట్' సృష్టి 'ప్లాంటిక్స్' యాప్

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పెరిగిపోవడంతో వ్యవసాయానికి కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ విశ్వవిద్యాలయం రైతుల కోసం ప్లాంటిక్స్ అనే యాప్‌ను రూపొందించింది. దేశంలో, రాష్ట్రంలో మీరు ఏ ప్రాంతంలో ఉన్నా సరే మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు మీ పంటల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఇందుకు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ప్లాంటిక్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అన్ని రకాల పంటలకు సంబంధించిన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ, పోషకాలు, ఇతర సూచనలు, సలహాలు ఒకటేమిటి రైతులకు సంబంధించిన పూర్తిసమాచారం ఈ యాప్ అందిస్తుంది. గతంలో వరికి తెగుళ్లు సోకితే వరి మొక్కలు పీక్కొని, చెట్లకు చీడపీడలు ఉంటే ఆకులో, కొమ్మలో తీసుకుని వ్యవసాయ శాఖ అధికారుల వద్దకో, అనుభవజ్ఞులైన రైతుల వద్దకో వెళ్లాల్సి వచ్చేది. సమస్య తీవ్రంగా ఉంటే వారినే క్షేత్రంపైకి తీసుకరావాల్సి వచ్చేది. ఇప్పు డు మనం ఉన్న చోటు నుంచే ఈ యాప్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి సలహాలు పొందవచ్చు.

యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంది



పంటలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకోవడానికి ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంది. నేను ఈ యాప్‌ను వాడుతున్నాను. ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మన వెంట ఒక వ్యవసాయ శాస్త్రవేత్త ఉన్నట్టే. ఈ యాప్ ద్వారా మన వ్యవసాయ క్షేత్రం నుంచే పంటలకు అవసరమైన సలహాలు, సూచనలు పొందవచ్చు.

- బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, రైతు, మోత్కూరు

సమస్య ఏదైనా పరిష్కారం లభిస్తుంది

గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి సెర్చ్‌లో ప్లాంటిక్స్ అని టైప్ చేసి యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇందులో భాషను ఎంచుకునే సదుపాయం ఉంది. తక్షణ వ్యాధి గుర్తింపు, ఉత్పత్తుల డీల్స్, సహాయక రైతు సంఘం, మొక్కల పెంపకంలో ఉపయోగపడే చిట్కాలు తదితర అంశాలు ఉంటాయి. వివిధ రకాల పంటలు ఉంటాయి. యాప్‌లో రైతుకు సమస్య ఉన్న పంటను ఎంచుకుని చీడపీడలకు సంబంధించి అయి తే మొక్క వద్దకు వెళ్లి ఫొటో తీసి పంపితే ఆ పంటకు సోకిన వ్యాధి ఏమిటో వెల్లడిస్తుంది. వెంటనే నివారణకు తీసుకోవాల్సిన చర్యల సమాచారం (వాడాల్సిన పురుగుల మందుల వివరాలు, ఏ మోతాదులో వాడాలో కూడా) సూచిస్తుంది. దాంతో సం తృప్తి చెందితే శాస్త్రవేత్తల ఫోన్ నంబర్లు కూడా ఉం టాయి. ఆ నంబర్లకు ఫోన్ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ఉష్ణోగ్రత తదితర అంశాలనూ ఇందులో పొందిపర్చారు. ఫోన్ జీపీఎస్ ఆన్ చేస్తే ఆ ప్రాంతానికి సంబంధించిన సమాచారం వెల్లడిస్తుంది. తనకు సమీపంలో ఏయే ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలో ఉన్నాయో చూపిస్తుంది.

శాస్త్రోక్తంగా లక్ష్మీనరసింహుడికి నిత్య పూజలు



లక్ష్మీ నృసింహుడి నిత్య కల్యాణోత్సవ పర్వాలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూన్ 7(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్య క్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు నిర్వహించారు. స్వయంభువులు, సువర్ణ ప్రతిష్టామూర్తులను పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళా లతో అర్చిం చారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం వైభవంగా చేప ట్టారు. అలాగే అష్ట భుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవార్లను వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విష్వక్సేనుడి తొలిపూజలతో నిత్య కల్యాణోత్సవం ఆగమ శాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయం ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చ నలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యకైంకర్యాలు నిర్వహించిన అర్చకులు సాయం త్రం వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు.

క్యూలైన్లు కిటకిట

ఇష్టదైవాలను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఉభయ క్యూలైన్లు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. ఉదయం, సాయంత్ర బ్రేక్ దర్శనం, మధ్యాహ్నం మహారాజ భోగ సమయాలు కలిపి 3 గంటల పాటు ధర్మదర్శన క్యూకాంప్లెక్స్‌లో ఉచిత దర్శన భక్తులు వేచి ఉన్నారు. గర్భాలయంలో స్వయం భువులకు దర్శించుకున్న భక్తులు ఆలయ ముఖమండపంలో ఉత్సవమూర్తుల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి రూ.500 చెల్లించి పెద్దసంఖ్యలో కొండపైకి వాహనాలపై రావడంతో పూర్తిగా నిండి పోయింది. కొండపైన వాహనాల పార్కింగ్‌తో భక్తుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ధర్మదర్శనం భక్తులకు మూడు గంటలు, ప్రత్యేక దర్శన భక్తులకు గంట సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. పార్కింగ్ స్థలం ఉదయం 9గంటల వర కే నిండిపోగా కారుతో కొండపైకి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనాలు ముగించుకొని త్వరగా కొండకిందకు వెళ్లాలని మైక్‌లో అధికారులు ప్రకటించారు.

బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షణ

కొండకింద బస్టాండ్ మినహా మిగత రెండు స్టాప్‌లకు నిలబడేందుకు సౌకర్యం లేక బస్సుల కోసం ఎండలోనే ఎదురు చూశారు. రద్దీకి తగ్గట్టు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కేటప్పుడు..దిగేటప్పుడు ఆలస్యంగా వచ్చిన బస్సుల కోసం గుంపులు గుంపులుగా ఉరుకులు పరుగులతో సీట్ల కోసం భక్తులు (ప్రయాణికులు) పోటీపడ్డారు. కొండ కింద బస్టాండ్‌లోనే బస్సులు నిండిపోగా పార్కింగ్, టోల్‌గేట్ వద్ద నిలపకపోయే సరికి భక్తులు గంటల తరబడి నిరీక్షించారు. ఉభయ దర్శన క్యూలైన్లతో పాటు బస్టాండ్‌లో వేచి ఉన్న మహిళలు, చంటిపిల్లలు తల్లులు, వృద్ధులు ఎండ వేడిమికి ఇబ్బందులు పడ్డారు. సుమారు. 50 వేల మంది భక్తులు క్షేత్రాన్ని సందర్శించగా వివి ధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.58,19,135 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

ఈవో పరిశీలన..

ఆలయ మాడవీధులు, క్యూలైన్లను దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉభయ క్యూలైన్లతో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రదేశాల్లో చల్లని నీళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే ప్రధాన కార్యాలయం, ఆలయం, ప్రోటోకాల్ కార్యాలయం, ప్రసాద విక్రయశాల వద్ద భక్తుల సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేశారు.

బ్రేక్ దర్శనం భక్తులకు ఉపశమనం

యాదగిరిగుట్టలో బ్రేక్ దర్శనం భక్తులను ఉత్తర ద్వారం నుంచి లోనికి అనుమతిస్తున్నారు. 'అందరూ ఒక్కలైన్‌లోనే' శీర్షికతో ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి దివ్య విమాన స్వర్ణ గోపురం పూర్తి కాగానే తూర్పు రాజగోపురం నుంచి బ్రేక్ దర్శనం సౌకర్యం మార్చారు. అప్పటి నుంచి బ్రేక్ దర్శనం, రూ. 150 ప్రత్యేక దర్శనం, నిత్యకల్యాణ భక్తులు ఒకే (ప్రత్యేక) క్యూలైన్ ద్వారాలోనికి అనుమతి ఉండేది. అందరూ ఒకేచోట గుమి గూడటంతో సిబ్బంది, భక్తులు పరస్పరం ఇబ్బందులకు గురవయ్యేవారు. ఉత్తర ద్వారం నుంచి అనుమతించడంతో బ్రేక్ దర్శనం భక్తులకు ఉపశమనం కలిగింది. నేరుగా అంతర్ ప్రాకార మండపంలోనికి నిత్య కల్యాణ భక్తులను తూర్పు రాజగోపురం (త్రితల రాజగోపురం నుంచి ఎడమ వైపు), లేదా పశ్చిమ రాజగోపురం నుంచి అనుమతిస్తే స్వామివారి దర్శనాలు, నిత్యకల్యాణం భక్తులకు సులభంగాఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో పురాతన వెండి నాణేలు

● ఆసక్తిగా తిలకించిన భక్తులు



నాణెంపై ఉర్దూ అక్షరాలు, చార్మినార్ చిత్రం

చిట్యాలరూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వందల ఏళ్లకాలం నాటి వెండి నాణేలు కనబడడంతో స్థానికులు ఆసక్తి తిలకించారు. రాజుల కాలం నాటి నాణెం గానీ ప్రస్తుతం బయటకు రావడంతో భక్తులు చూసేందుకు ఆసక్తి చూపారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఆనాడు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణ సమయంలో హుండీలో ఉండటంతో వాటిని భద్రంగా భద్రపరిచారు. ప్రస్తుతం ఆలయం బ్రహ్మోత్సవాలు, మహా కుంభాభిషేకం నిర్వహిస్తుండడంతో అర్చకులు హుండీ నుంచి బయటకు తీశారు ఆలయాన్ని నిర్మించిన సమయంలో దేవతామూర్తుల ప్రతిష్ఠ సమయంలో ఏర్పాటు చేసిన హుండీలో కానుకగా వెండి నాణెలు అప్పటి వారు వేసినట్లుగా అర్చకులు తెలిపారు. నాణేలపై ఉర్దూ అక్షరాలు, చార్మినార్ చిత్రం కూడా ఉండటంతో తురుష్కుల లేదా కాకతీయుల పరిపాలించిన రాజుల కాలంలో చెలామణిలో ఉన్న నాణేలను హుండీ లో వేసి ఉంటారని అర్చకులు, భక్తులు భావిస్తున్నారు.

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

చిట్యాలరూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బీజేపీ మండల ప్రభారి గోలి ప్రభాకర్ అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ నిర్ణయించిన కార్యక్రమాలను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. సమావేశంలో నాయకులు పీక వెంకన్న, గరిషె నరేష్, గుంటోజు నాగాచారి, వెంకన్న, లింగస్వామి, నర్సింహ, సత్యనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సీపీఐ మండల కన్వీనర్‌గా శేఖర్

మర్రిగూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండల సీపీఐ కన్వీనర్‌గా బుర్ర శేఖర్‌ను ఎన్నుకున్నారు. మర్రిగూడలో నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో మాజీ ఎమ్మెల్యే వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ సత్యం సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా ఈదుల బిక్షంరెడ్డి, బూడిద సురేష్‌ల పోటీ ఏర్పడింది. దీంతో ప్రస్తుతానికి బుర్ర శేఖర్‌ను మండల సీపీఐ తాత్కాలిక కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

సమాచారం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సీతారాములు

'మూసీ ప్రక్షాళన వెంటనే చేపట్టాలి'

చిట్యాల, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మూసీ నది ప్రక్షాళన వెంటనే చేపట్టాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. చిట్యాలలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ ప్రక్షాళనకు లక్షా యాభై వేల కోట్లు కేటాయించి కాలుష్యాన్ని తొలగించి ఆ నది పరివాహక ప్రాంతానికి శుద్ధమైన జలాలను అందించాలని కోరారు. రామన్నపేట మండలంలో ఆదానీ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మించే సిమెంట్ కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట, చిట్యాల మండలాల ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించినప్పటికీ దానిపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. కంపెనీ నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని కోరారు. ఆసరా పింఛన్ రూ. 4 వేలు, ప్రతీ మహిళకు నెలకు రూ. 2500 వేలు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, ఐతరాజు యాదయ్య, బొబ్బల సుధాకర్‌రెడ్డి, జిట్ట స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల అవకతవకలపై కేంద్రమంత్రికి ఫిర్యాదు


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మహేష్ గౌడ్

నాంపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో మునుగోడు నియోజకవర్గంలో అవకతవకలు జరిగాయని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పానుగంటి మహేష్‌గౌడ్ ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి శనివారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పైసలు తీసుకొని భూస్వాములు, ఇళ్లు ఉన్న, కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను కేటాయించారని ఆరోపించారు. దీంతో ఇళ్లు లేని పేదలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పేర్లను అనర్హులను తొలగించి అర్హులైన పేదలకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఆయన వెంట నకిరేకంటి రఘుగౌడ్, కర్నాటి శివ ఉన్నారు.

బీమా పీఏం యోజన చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న బీఎం విఘ్నేశ్వర్‌రెడ్డి

శాలిగౌరారం, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి బీమా యోజనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పెర్కకొండారం గ్రామీణ బ్యాంకు మేనేజర్ విఘ్నేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన యామగాని మంజుల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. భర్త లింగయ్య తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ఇన్సూరెన్స్ చేశారు. నామిని యామగాని లింగయ్యకు రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును బ్యాంకు మేనేజర్ విఘ్నేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఖాతాదారుడు తప్పనిసరిగా 18 నుంచి 50 సంవత్సరాలు ఉన్న వారు తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవాలని, కుటుంబానికి ఎంతో కొంత ఆర్థికభారం పడకుండా సహాయంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మిత్ర వేముల అంజనేయులు, వీబీకేలు వేముల శైలజ, గజ్జి నర్మద, సంఘ బంధం అధ్యక్షురాలు చర్లపల్లి మంగమ్మ, సభ్యులు గండమల్ల అరుణ, వాడపల్లి కలమ్మ, మారుపాక అనిత, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

చెరవులు

(5వ పేజీ తరువాయి)

మూడేళ్ల క్రితం పూర్తిగా అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. ఓ వ్యక్తి ఏకంగా పునాది కట్టి ఆక్రమించుకునే ప్రయత్నం చేయడంతో ఇరిగేషన్ అధికారులు కొలతలు వేసి ఆ పునాదిని తొలగించి నిర్మాణాలు ఆపారు. ప్రస్తుతం మళ్లీ కొంతమంది ఆక్రమణదారులు చెరువు శిఖంలో హద్దు రాళ్లను దాటుకుని వచ్చి ఏకంగా ప్రహరీలు నిర్మించడమే కాకుండా అందులో మట్టి నింపి సొంతం చేసుకునే ప్రయత్నాల్లో నిమగ్నం కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. నీటి పారుదల శాఖ అధికారులు చెరువులపై పట్టు కోల్పోవడమే కాకుండా రూకోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునే దాఖలాలు లేవు. ఐబీ అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉండడమే కాకుండా జిల్లా కేంద్రంలో చెరువు భూమి ఆక్రమణదారుల పాలవుతున్నా ఏమాత్రం స్పందించకుండా అసలు ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో నీటిపారుదల శాఖలోని కొంతమంది అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు వల్లభరావు చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నాలు చేయాల్సిన నల్లగొండ మునిసిపాలిటీ అధికార యంత్రాంగం కూడా పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తుంది. మినీ ట్యాంక్‌బండ్ పనులు నడవక పోవడంతోపాటు ఆ పనులకు ఆక్రమణదారుల వల్ల ఆటంకాలు కలుగుతున్నాయి. చెరువుకు ఏర్పాటు చేసిన రేలింగ్ కూడా ధ్వంసమైంది. ఆహ్లాదకరంగా వల్లభరావు చెరువును తీర్చిదిద్దాల్సిన మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తుండగా, ఇంకో వైపు చెరువు శిఖం భూములు కాపాడాల్సిన నీటి పారుదల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.


నల్లగొండ పట్టణంలోని వల్లభరావు చెరువులో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు

కూల్చే విషయంలో నాన్చుడి ధోరణి

వల్లభరావు చెరువు(బతుకమ్మకుంట)లో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసే విషయంలో నీటి పారుదల శాఖ అధికారులు నాన్చుడి ధోరణి అవలంబిస్తున్నారన్నా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఓ వైపు హైదరాబాద్‌లో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తూ చెరువుల్లో అక్రమ నిర్మాణాలను భారీ భవనాలను కూల్చి వేస్తూ చెరువులను కాపాడుతుంటే నల్లగొండలో మాత్రం అధికారులు మీనామేషాలు లెక్కిస్తున్నారు. గతంలో వల్లభరావు చెరువును నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించడంతోపాటు వల్లభరావు చెరువులో ఆక్రమణలు వాస్తవమేనని సైతం పేర్కొన్నారు. అప్పటి రెండు ఏళ్ల క్రితం అప్పటి నీటిపారుదల శాఖ ఏఈఈ, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు చెరువును సందర్శించి ఆక్రమణలు పెద్దఎత్తున జరిగాయని ఎఫ్‌టీఎల్‌తోపాటు బఫర్ జోన్‌లో ప్రీ కాస్టు సరిహద్దు గోడలను అక్రమంగా నిర్మించినట్లు తేల్చి సర్వే కూడా చేశారు. గతంలో మాదిరిగానే పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురైనపుడు 'ఆంధ్రజ్యోతి'లో వల్లభరావు చెరువు ఆక్రమణకు గురవుతున్నట్లు వరుస కథనాలు ప్రచురించడంతో చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చి హద్దులను ఏర్పాటు చేశారు. తిరిగి కొన్ని నెలలుగా కొందరు రాజకీయ పార్టీల నాయకులతోపాటు ప్రైవేట్ వ్యక్తులు దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేశారు.

గత కొద్ది రోజుల క్రితం మంచి రోజులను చూసుకొని నిర్మాణాలకు, గేట్లకు మామిడి తోరణాలు కట్టడం విశేషం. త్వరలోనే ఆక్రమణకు గురైన స్థలాల్లో పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతుంది. గతంలో ఆక్రమణలు కూల్చి వేసిన అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. తిరిగి ఆక్రమణలు కొనసాగడం చూస్తుంటే కొందరు తెరవెనుక ఆక్రమణదారులకు అండదండలు కొనసాగించడం వల్లే ఇంకా కూల్చివేతలు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఆక్రమణలు జరగడంతోపాటు 86 ఎకరాలు ఉన్న చెరువు శిఖం అన్యాక్రాంతమవుతుంటూ చెప్పుతున్నప్పటికీ ఆక్రమణ తొలగింపు విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇప్పటికైనా ఆక్రమణ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖాలకు హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● ఎస్ఐ ఎ.శివతేజ

కేతేపల్లి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజ పేర్కొన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులు వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు రూ.5వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో పీఈటీ బంటు రవి, ఉపాధ్యాయులు రఘువీర్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులతో ఎస్ఐ శివతేజ

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

కేతేపల్లి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింలు శనివారం బక్రీద్ పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని గుడివాడ, కొత్తపేట, కొర్లపహాడ్, చెరుకుపల్లి, భీమారం గ్రామాల్లోని ముస్లింలు వేకువ జామునే స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి నమాజు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మార్కెట్ ఛైర్‌పర్సన్ గుత్తా మంజుల, టీపీసీసీ నాయకుడు దైద రవీందర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కోట పుల్లయ్య, ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో ఎస్‌కే.లతీఫ్, ఎండీ. యూసుఫ్ జాని, ఎస్‌కే.షరీఫ్, లతీఫ్, ఇబ్రహీం, ఎండీ.యూనస్, దస్తగిరి, రషీద్, మదార్, ఎస్‌డి.లతీఫ్, జబ్బార్, అహ్మద్, నాజంఅలీ, హఫీజ్, ఎంఏ.ఖలీం పాల్గొన్నారు.

మర్రిగూడ : బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద ఎస్ఐ కృష్ణారెడ్డి పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యాసిల్, అలీ, ఇక్బాల్, షర్ఫొద్దీన్, జబ్బార్, రజాక్, యునోస్, యూసుఫ్, యాకుబ్, రంజాన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లీం సోదరులు నార్కట్‌పల్లి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పలువురు రాజకీయ నేతలు ముస్లీంలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.


నల్లగొండ పట్టణంలోని ఈద్గా వద్దకు వస్తున్న ముస్లింలు


కనగల్‌లో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లింలు

కట్టంగూరు: కట్టంగూరు, అయిటిపాముల, బొల్లెపల్లి, పామనగుండ్ల, పరడ, ఈదులూరు, నారెగూడెంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న మసీదు, దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వినాయత్ ఆలీ, జాఫర్, జానీపాషా, ఆజంఖాన్, ఇస్మాన్ ఖాన్, జాఫర్, జానీ, అక్రమ్, అంజత్, రవూఫ్, రఫీ, వలీ, షరీఫ్ ఉన్నారు.

నకిరేకల్: నకిరేకల్‌లో నకిరేకల్ శిరులోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద రషీద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, చెవుగోని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని ఎస్.లింగోటం, ఇసాంనగర్, కనగల్ తదితర గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లీం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ శివారుల్లోని ఈద్గాల్లో ముస్లీంలు సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. పలువురు నాయకులు ముస్లీంలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కరీంపాషా, మాజీ కోఆప్షన్లు హాఫీజుద్దీన్ అజీజ్, జియావుద్దీన్ మహ్మదాలీ, ఏఎంసీ డైరెక్టర్ కరీంముల్లా, ఇబ్రహీం, జానీపాషా, అక్రమ్, అస్లం, జానీ, హాజీ తదితరులున్నారు.

విమర్శ సాహిత్య పురోగమనానికి ప్రధాన భూమిక

నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): సాహిత్యం పురోగమనానికి విమర్శ ప్రధాన భూమిక పోషిస్తుందని జాతీయ ఉత్తమ సినీ విమర్శకులు డాక్టర్ ఎం.పురుషోత్తమాచార్య అన్నారు. పట్టణంలోని ఎన్జీ కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య రచించిన నెరుసు, మేర సాహితీ విమర్శ గ్రంథాల శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ రచన సారాంశాన్ని పాఠకులకు అందించడంలో విమర్శ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అనంతరం మేరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ కృష్ణ కౌండిన్య నిత్య అధ్యయనశీలి, పరిశోధనాత్మక వ్యాసాలు రచిస్తున్నారన్నారు. కవి విమర్శకులు డాక్టర్ పగడాల నాగేందర్, సాహితివేత్త మునాసు వెంకట్, సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ వ్యాస సంపుటాలకు నెరుసు, మేర అని పేరు పెట్టడంలోనే ఔచిత్యం ఉందన్నారు. సభలో సాహితీవేత్తలు రఘువీర్ ప్రతాప్, శీలం భద్రయ్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, మాధగాని శంకరయ్య, కృష్ణారెడ్డి, కత్తుల శంకర్, రామకృష్ణ స్వాతి, అంజయ్య, రవికుమార్, రమేష్, బండారు శంకర్, లింగమూర్తి పాల్గొన్నారు.

ప్రగతిపథంలో కొనసాగుతున్న భారత్


చిట్యాలలో మొక్కలు నాటుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

చిట్యాల, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో పదకొండేళ్లుగా భారతదేశం ప్రగతిపథంలో కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పదకొండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం చిట్యాల బస్టాండ్ ఆవరణలో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి స్కామ్‌లు, అవినీతి, ఆరోపణలు లేకుండా దేశంలో ప్రధాని పాలన చేస్తున్నారన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారతదేశ సామర్థ్యం ప్రపంచానికి తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఎన్నికల హామీలను వెంటనే అమలుచేయాని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, నాయకులు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, పొట్లపల్లి నర్సింహగౌడ్, జయారపు రామకృష్ణ భానుక ఉదయ్, నల్లా మల్లారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

● పూజల్లో పాల్గొన్న కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి
● బొడ్రాయికి గ్రామస్థుల జలాభిషేకం, పూజలు


ఉరుమడ్లలో హోమపూజల్లో పాల్గొన్న కంచర్ల కృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

చిట్యాలరూరల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు, మహాకుంభాభిషేకం కార్యక్రమాల్లో భాగంగా శనివారం 3వ రోజు పూజలు జరిగాయి. వేకువజాము నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభం కాగా గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజల అనంతరం పూర్ణాహుతి చేశాక ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు. గ్రామంలోని బొడ్రాయికి గ్రామస్థులు జలాభిషేకం చేశారు.

నేడు ఉరుమడ్ల ఆలయానికి కేటీఆర్ రాక

చిట్యాలరూరల్: మండలంలోని ఉరుమడ్లలో జరుగనున్న రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదివారం హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. స్వామి వారికి జరిగే మహాకుంభాభిషేకంలో కేటీఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.


జలాభిషేకానికి నీళ్లు తీసుకువస్తున్న మహిళలు

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత


యరగండ్లపల్లి గ్రామంలో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల, భిక్షమయ్యగౌడ్

మర్రిగూడ: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో కంఠమహేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శిఖర కలశ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షలను ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్, కల్లు గీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పల్లె రవికుమార్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, వల్లెంల విమల సంతోష్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, నాయకులు వెంకటేష్‌గౌడ్, రామకృష్ణ, యాదయ్య, బాలనర్సింహ, ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరాశపరిచిన ప్రభుత్వం

● బీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాశయ్యగౌడ్


మాట్లాడుతున్న బీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాశయ్యగౌడ్

నల్లగొండ రూరల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉద్యోగులను, రిటైర్డ్ ఉద్యోగులను నిరాశపరిచిందని రిటైర్డ్ ఉద్యోగుల బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నకరేకంటి కాశయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు ఎలాంటి తీపి కబురు లేదని విమర్శించారు. 3 డీఏలు, పీఆర్‌సీలు రావాల్సి ఉండగా, ఒక్క డీఏను ప్రకటించి ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను నిరాశ పరిచిందన్నారు. రావాల్సిన డీఏలు, పీఆర్సీలను ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన డీఏ, పీఆర్సీ హెల్త్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కేశబోయిన శంకర్‌ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారయణ, కోశాధికారి నాగులపల్లి శ్యాంసుందర్, నాయకులు బండారు గోవర్ధన్, ఐతగోని రాజాగౌడ్, ఎరుకల శంకర్‌గౌడ్, రేగట్టె సైదులు, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అనర్హులకు అందలం'

చండూరు, జూన్ 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించిందని బీజేపీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ పథకంలో అధికార పార్టీకి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని ఆరోపించారు. ఎంపికలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ప్రధాని మోదీ 11సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరాడు. సమావేశంలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం, రాష్ట్ర ఓబీసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, నాయకులు బోడ ఆంజనేయులు, నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, ఇరిగి అంజనేయులు, పడసనబోయిన శ్రీను, స్వామి, సోమశంకర్, ఆవుల అశోక్, కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య, ఇరిగి శివ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం

నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మర్రిగూడ స్టేజి వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శనివారం శ్రీ రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని మునిల కల్యాణం వైభవంగా జరిగింది. వేద పండితులు అరవింద్‌శర్మ, చంద్రశేఖర్‌శర్మల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందం శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య కల్యాణాన్ని చూడ ముచ్చటగా జరిపించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన స్వామి, అమ్మవార్లను ఆసీనులను చేసి కల్యాణ తంతును జరిపించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని కనులారా తిలకించారు. భక్తులకు మంగళసూత్రాన్ని చూపిస్తూ రేణుకా ఎల్లమ్మ మెడలో జమదగ్ని ముని మాంగళ్య ధారణ చేసే ఘట్టం వైభవంగా సాగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి కళ్యాణానికి సంబంధించిన ఏర్పాట్లను, భక్తులకు సంబంధించిన సౌకర్యాలను దగ్గరుండి చూసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, కాడారి యాదయ్య, సహదేవ్, బొజ్జవెంకన్న, ముకేష్, దొండ వెంకన్న, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, కిరణ్, , మందడి వెంకట్‌రెడ్డి, చిట్టిబాబు, దేవయ్య, మందడి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఊరబోనాలు..

కల్యాణాన్ని పురస్కరించుకుని ఆదివారం ఊరబోనాలు పండుగను నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ ఊట్కూర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. వివిధ వర్గాలకు చెందిన వారు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులను చెల్లించుకోవాలని కోరారు.

ఆంధ్రజ్యోతి ***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
ఆదివారం 8 జూన్ 2025

చికెన్ ధరలు	
లైవ్	132
డ్రెస్	192
స్కిన్‌లెస్	220
గుడ్లు డజన్	72
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	39.0
కనిష్ఠం	24.8

సాగు సలహాలకో యాప్

చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు జగమంతా కనిపిస్తుంది. ఇప్పుడు ఏ సమాచారం కావాలన్నా గూగుల్‌లో వెతకడమే. గతంలో రైతులు పంటలకు వచ్చే తెగుళ్ల నివారణ, సాగులో మెళకువలకోసం వ్యవసాయ అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం ఓ యాప్ అందుబాటులోకి వచ్చింది.

7





భూ సేకరణే ప్రధాన సమస్య

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణే ప్రధాన సమస్యగా మారింది. భూములకు బహిరంగ మార్కెట్‌లో ధరలు ఏటేటా పెరుగుతుండడంతో అదే స్థాయిలో తమ భూములకు పరిహారమివ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. భూములతో పాటు ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల ప్యాకేజీల విషయంలోనూ ఇదేరీతిలో సంతృప్తి పరచలేని పరిస్థితి నెలకొంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

- పరిహారం, పునరావాసంపై నిర్వాసితులకు దక్కని ఊరట
- కీలక ప్రాజెక్టులన్నింటికీ ఇదే అడ్డంకి
- భూసేకరణపై ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలంటోన్న సీఎం, మంత్రులు

జిల్లాలోనిఎస్ఎల్‌బీసీ(అండర్‌టన్నెల్), డిండి ఎత్తిపోతల పథకం, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల వంటి కీలకమైన సాగునీటి ప్రాజెక్టులన్నింటిలో భూసేకరణ సమస్య తెరమీదకు వచ్చింది. తాజాగా శుక్రవారం యాదాద్రి-భువనగిరి జిల్లాలోని గంధమల్ల రిజర్వాయర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సభలో సీఎం సహా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులన్నింటినీ వచ్చేమూడున్నరేళ్లలో పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆ సందర్భంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణ త్వరగా ముగిసేలాఎమ్మెల్యేలు చొరవతీసుకోవాలని, నిర్వాసితులతో మాట్లాడి భూములిచ్చేలా ఒప్పించాలని సూచించడం భూసేకరణలో ఎదురవుతున్న ఆటంకాల తీవ్రతని తెలియజేస్తోంది.

ఎస్ఎల్‌బీసీకి పునరావాసం, అటవీ అనుమతులపై..

ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తోన్న రెండు టన్నెల్స్ నడుమ డిండిపై తెల్దేవర్‌పల్లి వద్ద నిర్మిస్తోన్న నక్కలగండి (డిండిబ్యాలెన్సిం గ్ రిజర్వాయర్) రిజర్వాయర్‌లో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ఫారెస్ట్‌కు చెందిన 281.93 హెక్టార్ల భూమి ముంపునకు లోనవుతుంది. ఈ భూములను ప్రాజెక్టుకు కేటాయించేందుకు కేంద్ర అటవీశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఇందుకోసం ఇప్పటికే కేంద్ర అటవీశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక సంప్రదింపులు జరిగాయి. ఈ భూమిని కేంద్రం కేటాయిస్తే, దీనికి బదులుగా రిజర్వ్‌ఫారెస్ట్ ఆవల నేరేడుగొమ్మ మండలంలోనే 790 హెక్టార్లలో అడవిని అభివృద్ధి చేసి ఇచ్చేందుకు రంగం సిద్ధంచేశారు. ఇందుకోసం రాష్ట్రం నుంచి కేంద్రంపై ఒత్తిడి తేవాల్సి ఉంది.

నక్కలగండి రిజర్వాయర్ నిర్మాణంతో నల్లగొండ జిల్లాలోని చందంపేట మండలంలోని నక్కలగండి తండా, నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలంలోని కేశ్యతండ, మర్లపాడుతండాలు ముంపునకు లోనవుతున్నాయి. 2015-16లో నిర్వహించిన సామాజిక,ఆర్థిక సర్వే ప్రకారం ఆయా తండాల్లో 629 గిరిజన కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారు. వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. నక్కలగండి తండాకు సంబంధించి ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మించేందుకు చింతపల్లి మండలం నసర్లపల్లి వద్ద 10 ఎకరాల భూమిని పరిశీలించి అక్కడ ఆర్అండ్ఆర్‌సెంటర్ నిర్మించాలని నిర్ణయించినా ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదు. అటు నాగర్‌కర్నూల్ జిల్లా .

మిగతా 7వ పేజీలో..

గంధమల్ల రిజర్వాయర్ కింద పరిహారంపై చిక్కుముడి

ఆలేరు నియోజకవర్గంలో 60వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన 1.43 టీఎంసీల సామర్థ్యంగల గంధమల్ల రిజర్వాయర్ కింద భూసేకరణ తలకుమించిన భారమవుతోంది. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 1028.83 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇక్కడ భూములకు ఎకరాకు కనీసం రూ.45 లక్షల పరిహారమివ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం గరిష్ఠంగా రూ.14లక్షలకు మించి ఇవ్వలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ భూసేకరణకు రైతులను ఒప్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉండడంతో ఇటు ప్రభుత్వాన్ని ఒప్పించడానికి, అటు రైతులను సంతృప్తిపరచడానికి ఎలాంటి కార్యాచరణ అమలులోకి తెస్తారనే అంశంపైనే ఈ ప్రాజెక్టు భూసేకరణ చిక్కుముడి వీడనుంది. అలాగే బస్వాపూర్ రిజర్వాయర్ కింద నిర్వాసితులకు సైతం ఇంకా భూసేకరణ నిమిత్తం రూ.500 కోట్ల పరిహారమివ్వాల్సి ఉండగా, ఇళ్లు కోల్పోయిన మూడు తండాల వాసులకు సంబంధించి 83 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాల్సి ఉంది.

ఎండలు బాబోయ్

వేములపల్లిలో 41.8 డిగ్రీల నమోదు

నల్లగొండ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భానుడి ప్రతాపం కొనసాగుతూనే ఉంది. ఈ ఏడాది కాస్త ముందుగా వచ్చిన రుతుపవనాలతో ఎండలు తగ్గాయని జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కానీ జిల్లాలో శుక్రవారం, శనివారం రెండు రోజులు ఎండలు దంచి కొట్టడంతో 41 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం జిల్లాలో 17 మండలాలవారీగా నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా.. వేములపల్లి, కట్టంగూరు, దామరచర్ల, తిప్పర్తి, హాలియా తదితర మండలాల్లో 41 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి.

మండలం	గరిష్ఠం
వేములపల్లి	41.8
కట్టంగూరు	41.6
దామరచర్ల	41.4
తిప్పర్తి	41.3
హాలియా	41.2
చిట్యాల	41.2
మాడ్గులపల్లి	41.1
చందంపేట	41.1
త్రిపురారం	41.0
నల్లగొండ	40.8
మిర్యాలగూడ	40.7
తిరుమలగిరి(సాగర్)	40.3
నకిరేకల్	40.1
నిడమనూరు	40.1
చండూరు	40.0
శాలిగౌరారం	39.8
డిండి	39.7



నేడు మృగశిర కార్తె

చేపలకు భలే గిరాకీ



నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభమవుతుంది. వాతావరణమంతా చల్లబడింది. మృగశిర కార్తె మొదటిరోజున ప్రజ లు చేపలు తినటం ఆనవాయితీగా వస్తుంది. అందుకోసం ప్రజలు చేపలను కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు పరుగులు పెట్టారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం వేళల నుంచి రాత్రి వరకు చేపల విక్రయాలు ముమ్మరంగా కొనసాగాయి. మృగశిర కార్తె రోజున చేపలను తప్పనిసరిగా తినాలనే సంప్రదాయం ఉండడంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా స్థాయికి తగినట్టుగా చేపలను కొనుగోలుచేశారు. మృగశిర కార్తె సందర్భంగా చేపల వ్యాపారులు ముందుగానే నల్లగొండ చుట్టుపక్కల చెరువుల్లోని చేపలను తెచ్చి నిల్వ చేసుకున్నారు. పట్టణంలోని పానగల్ బైపాస్‌రోడ్‌లో ఇరువైపులా బతికున్న చేపలను అందుబాటులో ఉంచారు. ప్రకాశంబజార్‌లోని చేపల మార్కెట్, దేవరకొండ రోడ్, హైదరాబాద్ రోడ్ తదితర ప్రాంతాల్లో అధికస్థాయిలో చేపలు విక్రయించారు. బొచ్చెలు కిలో రూ.250, రవ్వలు రూ.240, కొర్రమీను రూ.600, బురదమట్టలు 400, పచ్చిరొయ్యలు 600 చొప్పు న విక్రయించారు. డిమాండ్ పెరగటంతో చేపల వ్యాపారులు ఎప్పటికప్పుడు ధరలను పెంచి విక్రయాలు జరిపారు. దీంతో ప్రజలు కొంత ఇబ్బందికి గురయ్యారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి



నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని భుజాలపై ఎత్తుకొని వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

8



మిర్యాలగూడలో పందిర్లపల్లి చెరువుకు నూతనంగా వేసిన రోడ్డు



చెరవులు

- పెద్దచెరువు చిన్నబోతోంది
- కుంచించుకుపోతున్నా పట్టించుకోని వైనం
- హద్దులను చెరిపి వేసి ఆక్రమణ
- ఫిర్యాదులు వచ్చినప్పుడే చర్యలు

పల్లెకు, పట్టణానికి చెరువే అందం. గ్రామం ఆర్థికంగా పరిపుష్టి సాధించాలన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నా చెరువు నీరే ఆధారం. ఇంతటి మేలు చేసే చెరువులను కొందరు చెర బడుతున్నారు. కబ్జా కోరల్లో చెరువులు విలవిల్లాడుతున్నాయి. కాకతీయుల కాలం నాటి గొలుసుకట్టు చెరువులు ప్రస్తుతం చాలా వరకు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. వందల ఎకరాల చెరువులను కబ్జా చేస్తూ, కాసులు వెనుకేసుకుంటున్నా ఇటు పాలకులు, అటు అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. రానున్న వర్షాకాలం దృష్ట్యా చెరువులు నిండి, లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉన్నా పట్టించుకునే వారు లేరంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ, దేవరకొండ

మిర్యాలగూడ పట్టణ సమీపంలోని పెద్దచెరువు (పందిర్లపల్లి) శిఖం భూమి కొంతకాలంగా కబ్జాకు గురవుతోంది మిర్యాలగూడ పట్టణం, యాద్గార్‌పల్లి గ్రామ రెవెన్యూ శివార్లలో సర్వే నెం.118, సర్వే నెం.32లలో మొత్తం 580 ఎకరాల్లో ఈ చెరువు విస్తరించి ఉంది. ఆక్రమణల కారణంగా ప్రస్తుతం 400 ఎకరాలకు పరిమితమైనట్లు తెలుస్తోంది. ఈ చెరువులో నీరుంటే పట్టణంలోని సగం కాలనీలకు భూగర్భజలాలు పుష్కలంగా అందుతాయి. రెండేళ్ల క్రితం ఈ చెరువు ఎండిపోవడంతో పురపాలక సంఘం పరిధిలోని సగం కాలనీల్లో బోర్లు ఎండిపోయాయి. ఎడమకాల్వ ద్వారా సాగర్‌నీటితో నింపేందుకు రెండు ఫీడర్ ఛానళ్లు ఏర్పాటు చేశారు. చెరువు కింద 693 ఎకరాల్లో రెండు సీజన్లలో వరి పంట సాగు చేస్తున్నారు. ఇదే చెరువును మినీ ట్యాంకుబండ్‌గా ప్రభుత్వం గుర్తించింది. ఇందుకోసం 2000లో రూ.9.70కోట్లు మంజూరు చేసింది. అయినప్పటికీ అధికార యంత్రాంగం ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించకుండా తాత్సారం చేయడంతో విలువైన చెరువు భూములు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వచ్చాయి.



కబ్జాకు గురవుతున్న పందిర్లపల్లి చెరువు

వివాదాల జోలికి వెళ్లకుండా..

సర్వే నెం.114లో ఎఫ్‌టీఎల్ పరిధిలో 125.3 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక్కొక్కరికి రెండెకరాల చొప్పున గత 15 ఏళ్ల క్రితం రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎఫ్‌టీఎల్ భూముల్లో కొన్నిచోట్ల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చోద్యం చూస్తూ వచ్చారు. ఫిర్యాదుల మేరకు అధికారులు అడ్డుకుంటున్నా రెవెన్యూ పట్టాలు చూసి ఎదురు తిరగడంతో అధికారులు వెనక్కు తగ్గాల్సి వచ్చిందని అంటున్నారు. దీంతో ఎఫ్‌టీఎల్ పరిధిలో కొన్ని భూములను..

మిగతా 8వ పేజీలో..

హద్దులు నిర్ణయించి ఐబీకి అప్పగించాం

గత ఏడాది చెరువులో నీరు లేకపోవడంతో ఎఫ్‌టీఎల్ భూముల్లో మట్టి పోసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గత జూన్‌లో పందిర్లపల్లి చెరువుకు హద్దులు నిర్ణయించి ఐబి అధికారులకు అప్పగించాం.

సత్యనారాయణ, ఆర్ఐ, మిర్యాలగూడ

గతంలోనే ఫిర్యాదులు

చెరవు శిఖం భూ ఆక్రమణ, మట్టి తవ్వకాల విషయమై గతంలో పలుమార్లు జిల్లాస్థాయి అధికారులకు స్థానిక నాయకులు, ప్రజా సంఘాలు ఫిర్యాదులు చేశాయి. 2023లో ఎడమకాల్వకు నీరు విడుదల కాకపోవడంతో చెరువు నీళ్ల పూర్తిగా అడుగంటిపోవడంతో జోరుగా ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. చెరువు శిఖం భూఆక్రమణలపై ఐబీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల సర్వేలో ఆక్రమిత శిఖం భూములను గుర్తించిన అధికారులు ఆయా ప్రదేశాల్లో హద్దు రాళ్లను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. దీంతో అక్రమిత భూముల్లో యథేచ్ఛగా అభివృద్ధిపనులు సాగిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పట్టణ ప్రజలను వేసవిలో ఆహ్లాదపరిచేందుకు ఇక్కడ బోటింగ్ పార్క్ సైతం ఏర్పాటు చేశారు. ఇదే చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే చెరువు శిఖం భూములను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఎంతైనా ఉంది. శిఖం భూమికి పూర్తిస్థాయిలో హద్దులు నిర్ణయించి అధికారుల పర్యవేక్షణలో చెరువు పరిరక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దర్వేశిపురం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- పనులకు త్వరలో సీఎంతో శంకుస్థాపన
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్, జూన్7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రేణుకా ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య, ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. మంత్రి మొదటగా గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన పుట్ట మండపాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎల్లమ్మ తల్లి ఎంతో మహిమ గల దేవతన్నారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు నేరవేరుస్తుందన్నారు. ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరు చల్లగా ఉండాలని వేడుకున్నానని తెలిపారు. రూ.6కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు ప్రణాళికను రూపొందించాలని ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశాలిచ్చారు. ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డిచేతుల మీదుగా త్వరలో ప్రారంభం చేయిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ శిశుపాల్‌రెడ్డి, ఆర్‌టీఏ మెంబర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, నాగేశ్వర్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, రాజయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, శివయ్య, రాంబాబు, దర్మకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంట్‌రెడ్డి

అమ్మవారికి బోనం సమర్పణ

మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు శనివారం ఎల్లమ్మ తల్లికి దర్వేశిపురం, పర్వతగిరి గ్రామస్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని వేడుకున్నారు. మూడు రోజులపాటు జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య తెలిపారు.

రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ రూరల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావస్తుందని, ఇప్పటికే రెండు సీజన్లు ముగిశాయని, ఈ వానకాలం సీజన్‌లో మూడు సీజన్లు అవుతాయన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని పంటలను సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల పెట్టుబడి కోసం అందించే రైతు భరోసాను వెంటనే అందించే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. మూడు సీజన్లకు ఒకేసారి నిధులు విడుదల చేయాలని కోరారు. సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నకిలీలను అరికట్టాలన్నారు. సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా పాలడుగు నాగార్జున వ్యవహరించగా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

- సామూహికంగా ప్రార్థనలు చేసిన ముస్లింలు
- మైనార్టీల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



జిల్లాకేంద్రంలో ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



వేడుకల్లో మాట్లాడుతున్న కోమటిరెడ్డి, చిత్రంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ కల్చరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మునుగోడురోడ్‌లో గల ఈద్గా వద్ద శనివారం ఉదయం 9.30 గంటలకు వందలాది మంది ముస్లింలు సామూహికంగా ప్రార్థనలు చేశారు. మత గురువు మౌలానా ఏహసానుద్దీన్ ముస్లింతో సామూహిక ప్రార్థనలు చేయించి ప్రసంగించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు ఈద్గాకు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ఈద్గాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామినియాలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్‌లు ప్రత్యేకంగా హాజరై ముస్లింల ప్రార్థనలు ముగిసిన అనంతరం మత పెద్దలు, ప్రముఖులు, ముఖ్యఅతిథులను కలుసుకొని ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పండుగని అన్నారు. మహమ్మద్ ప్రవక్త అందించిన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం ముస్లింలు పెద్దల సమాధుల వద్దకు వెళ్లి పూలను సమర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పేదలకు తోచిన విధంగా దానధర్మాలు చేశారు. ముస్లింల గృహాల్లో కుర్బానీ ఇచ్చారు. ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు నిర్వహించింది. కార్యక్రమంలో మత పెద్దలు డాక్టర్ హఫీజ్ ఖాన్, డాక్టర్ ఏ ఏ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మలమోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, ఆర్డీవో అశోక్ రెడ్డి, కమిషనర్ ముస్తాబ్అలీ, ఇంతియాజ్ అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, అల్లి సుభాష్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సరఫరాలో ఇబ్బందులు తొలగించాలి

మిర్యాలగూడ టౌన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ కోరారు. ప్రభుత్వం లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ ఒకే సారి అందించడం హర్షణీయమన్నారు. కానీ దుకాణాలకు బియ్యం సరఫరాలో జాప్యం, బయోమెట్రిక్ విధానంలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయనవెంట నాయకులు శివరామకృష్ణ, వెంకన్నగౌడ్ ఉన్నారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ

దేవరకొండ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకూరి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేవరకొండలో ఓ ప్రైవేట్ పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకున్నా విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

చెరవులు

(5వ పేజీ తరువాయి)

వదిలి అధికారులు మట్టితో రోడ్డుపోశారు. అయినప్పటికీ తమ పట్టా భూముల్లో రోడ్డు వేశారని కొందరు కోర్టును కూడా ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ప్రజల సౌకర్యార్థం, మినీ ట్యాంక్ బండ్ అవసరాలకోసం రోడ్డు వేయాల్సి వస్తే ప్రభుత్వ అనుమతి పొందడంతోపాటు ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించి దానివారగా పట్టా భూములను సేకరించి రోడ్డు వేయాల్సి ఉండగా ఆక్రమణదారులు, నాటి రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఆక్రమణల భూమిని వదిలి మిగతా భాగంలోనే చెరువు కట్ట పోశారనే విమర్శలు కొనసాగాయి. చెరువుకు ఉమామహేశ్వరం ఆలయం నుంచి అలుగు వరకు 300 మీటర్లు, అక్కడి నుంచి యాద్గార్‌పల్లి వరకు 1.5కి.మీ., ఆలయం నుంచి రామచంద్రగూడెం వరకు నూతనంగా ఏర్పాటు చేసిన 1.5 కి.మీ. మట్టికట్ట ఉండగా ఆవలివైపు హద్దు స్తంభాలు లేకపోవడంతో చెరువు శిఖం రైతుల ఆక్రమణలోకి వెళ్తుందని, దీంతో చెరువు పరిధి కుంచించుకుపోయి చెరువు కింది సాగు భూములకు నీరందకుండా పోతుందనే విమర్శలు వస్తున్నాయి. చెరువు కట్టకు పడమర, ఉత్తరం దిక్కుల్లో ఉన్న శిఖం భూ ములు సైతం భారీగా ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువులో నీరు పూర్తిస్థాయిలో ఉన్నప్పుడు పొలాలు ముంపునకు గురికాకుండా రైతులు చెరువు భూము ల్లో రాళ్ల కంకరతో భూములను ఎత్తు చేస్తున్నారనే ఆరోపణ లు కూడా వస్తున్నాయి.



ఆనవాళ్లు కోల్పోయి ఆక్రమణకు గురవుతున్న దేవరకొండ పట్టణ శివారులోని తుల్చమ్మకుంట

నల్లగొండ-మిర్యాలగూడ ఆర్‌అండ్‌బీ రహదారి వెంట ఫైర్ స్టేషన్‌కు ఎదురుగా శిఖం భూముల్లో ఇదే చెరువు మట్టిని పోసి రోడ్డుకు సమాంతరంగా ఎత్తు పెం చారు. నల్లగొండ రోడ్డు వెంట ఉన్న ఎనిమిది ఎకరాల శిఖం భూములను సైతం ఆక్రమించిన ట్లు గతంలో పెద్దఎత్తున ఆరోపణలొచ్చా యి. అధికారులు, ప్రజాప్రతినిధుల ఉదాసీన వైఖరితో సుమారు రూ.40కోట్ల విలువైన శిఖం భూములు ఆనవాళ్లు లేకుండా చేసి ఆక్రమించారని ఫిర్యాదులు అందాయి. ఇటీవల ప్రజాసంఘాలు చేసిన ఫిర్యాదులతో మేల్కొన్న అధికారులు చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంకు లెవల్)హద్దును నిర్ణయించేందుకు సర్వే జరిపారు. అయితే సర్వే అనంతరం హద్దుదిమ్మెలను ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఐబీశాఖ అలాంటి చర్యలేవి చేపట్టలేదు.

టఫ్ ఐడీసీ కింద రూ.7కోట్లు మంజూరు

పెద్దచెరువు కట్టపై విద్యుత్ లైట్లు, బ్యూటిఫికేషన్‌కై 2021లో టఫ్ ఐడీసీ కింద రూ.7కోట్లు మంజూరయ్యాయి. కాగా ఇంతవరకు పనులు చేపట్టలేదు. దీంతో రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతోందని ఆరోపణలు వస్తున్నాయి. మందుబాబులు చీకటిపడితే ద్విచక్రవాహనాలపై పదుల సంఖ్యలో వచ్చి సిట్టింగ్‌లు వేస్తున్నారని అంటున్నారు. ఈ విషయమై గతంలో పోలీసులకు సైతం అధికారులు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో చెరువు ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి వీలుగా ఉంటుందని అంటున్నారు.

బౌండరీ పిల్లర్లు ఏర్పాటు చర్యలు

జీపీఎస్ కోఆర్డినెస్ తీసుకుని బౌండరీ పిల్లర్లు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నాం. మామూలు స్తంభాలు అమర్చితే ఉంచడంలేదు. ఆక్రమణదారులు తొలగించే అవకాశం ఉంది. మూడు ఫీట్ల పొడవు, ఎత్తుతో ఒక మీటరు వెడల్పుతో కాంక్రీట్‌తో సరిహద్దు దిమ్మెలు ఏర్పాటు చేసేందుకు రూ.7.5లక్షలు మంజూరుకోసం ప్రతిపాదనలు పంపాం. చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి యాద్గార్‌పల్లి గ్రామానికి వెళ్లేలా చెరువు కట్టపై రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

- ఆర్.జనార్దన్, ఇరిగేషన్‌శాఖ డీఈ, మిర్యాలగూడ.

ఆనవాళ్లు కోల్పోతున్న చెరువులు

పట్టించుకోని అధికారులు

దేవరకొండ, జూన్ 6(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నాయినోనికుంట, పేటచెరువు, తుల్చమ్మకుంట, బెల్లంవానికుంట, పర్వతరావు చెరువులున్నాయి. తుల్చమ్మకుంట ఏడు ఎకరాల్లో ఉంది. కుంటను కొంతమంది ఆక్రమించుకొని కట్టడాలు నిర్వహించారు. కుంట సమీపంలో ఉన్న పట్టా భూమి ఉన్న వ్యాపారవేత్తలు ఇటుకబట్టీలను తయారుచేస్తూ కుంట భూమిలో మట్టి పోస్తూ ఉపయోగించుకొని ఆక్రమించుకుంటున్నారు. మున్సిపల్, ఐబీ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడంతో ఆక్రమణదారులు చెరువులను కబ్జా చేసుకుంటున్నారు. దీంతోపాటు కంపచెట్లు పెరిగి కాల్వలు, చెరువుకట్ట ధ్వంసమై ఆనవాళ్లు కోల్పోతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే రోడ్లపైకి నీరు చేరుకునే పరిస్థితి దేవరకొండ మున్సిపాలిటీలో నెలకొంది. కబ్జాకు గురై ఆనవాళ్లు కోల్పోతున్న తుల్చమ్మకుంట, పేట చెరువులకు మరమ్మతులు నిర్వహించి భూములను ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భూముల ధరలు పెరిగిపోతుండడంతో శిఖం, చెరువులు, కుంటల భూములపై వ్యాపారులు, నాయకుల దృష్టిపడింది. ఇప్పటికే దేవరకొండ పట్టణం మీదుగా వెళుతున్న కొండభీమనపల్లి ప్రాజెక్టు కాలువలను చదునుచేసి ఇళ్ల నిర్మించుకున్నారు. అధికారులు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్నారే తప్పా ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు తెలుపుతున్నారు.

ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

కుంటలు, చెరువుల భూములను ఆక్రమిస్తే నోటీసులు జారీ చేసి చర్యలు చేపడతాం. గతంలో తుల్చమ్మకుంటలో ఆక్రమ నిర్మాణాలు జరిపిన వారికి నోటీసులు జారీ చేశాం. కుంటలలో నిర్మాణాలు జరిపితే కూల్చివేస్తాం.

- సుదర్శన్, మున్సిపల్ కమిషనర్

కేసులు నమోదు చేస్తాం

కుంటలు, చెరువులను మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. కాలువలను పూడ్చి ఇళ్ల నిర్మాణం జరుపుతున్న వారిపై చర్య తీసుకుంటాం. కుంటలు, చెరువుల భూములను ఆక్రమించుకుంటే కేసులు నమోదు చేస్తాం.

- నగేష్, నీటిపారుదలశాఖ ఏఈ దేవరకొండ

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండమల్లేపల్లి, హాలియా, జూన్ 7(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

● దేవరకొండ పట్టణంలోని ముస్లింలు డిండి రోడ్డులోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ వేర్వేరు ప్రకటనలలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

● చింతపల్లిలోని గొడకొండ్ల, వింజమూర్, కుర్మపల్లికి గ్రామాల్లోని ముస్లింలు బక్రీద్ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

● చందంపేట మండలంలో నిర్వహించిన బక్రీద్ వే డుకల్లో యువజన కాంగ్రెస్ మండల నాయకుడు గోసుల అనంతగిరి, మమ్ము, షద్దు, అడ్డు, సోను, కరీం తదితరులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లిలోని ఈద్గా వద్ద ముస్లింలు సంద ర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒ కరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నా రు.

● అనుముల మండలం, హాలియా మునిపాలిటీలో బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ముస్లింలకు శుభాకాంక్ష లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, నాయకులు అన్వరుద్దీన్, బాబుదీన్, నజీరుద్దీన్, మొయినుద్దీన్, మర్ల చంద్రారెడ్డి, గడ్డం రమణ య్య, సోమిరెడ్డి, ముస్లిం నాయకులు అంజద్‌ఖాన్, అక్బర్ ఖాన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి



ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

చందంపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని తెల్‌దేవరపల్లి గ్రామంలో సీతారాముల ఆలయంలో శనివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ, బొడ్డాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బద్యనాయక్, నాయకులు కిన్నెర హరికృష్ణ, గోసుల అనంతగిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ మండలం, పట్టణానికి చెందిన 300 మంది లబ్ధిదారులకు శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల వివాహ సమయంలో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకంతో ఆదుకుంటుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

దేవరకొండ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని రత్యతండాలో శనివారం నిర్వహించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ప్రతీ ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయకమిటీ నిర్వాహకులు రవీంద్రకుమార్‌ను సన్మానించారు.

బీసీలు ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలి

దేవరకొండ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): బీసీలు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చొల్లేటి భాస్కరచారిని నియమించి ఉత్తర్వులు అందజేశారు. సమావేశంలో నాయకులు వెంకటేష్, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనమైన ఉద్యమాల చరిత్ర కమ్యూనిస్టులదే

వేములపల్లి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): దేశంలో అనేక ప్రజా, రైతు ఉద్యమాలు చేసిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టులదేనని ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సీపీఐ మండల మహాసభలో ఆయన పల్లా వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన నాటి నుంచి ప్రజల సమస్యలపై ఉద్యమించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం మొదలు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో సీపీఐ చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుండటంతో సామాన్య ప్రజలకు విద్య, వైద్యం అందకుండా పోతుందన్నారు. బీజేపీ దేశంలో మతతత్వాన్ని పెంచి పోషిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో సైతం పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. సాగర్ ఎడమకాల్వపై గల ఎత్తిపోతలను ప్రభుత్వమే నిర్వహించకపోవడంతో నిర్వీర్యమయ్యాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, డిండితో పాటు చిన్న ప్రాజెక్టులను సైతం పూర్తిగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సీనియర్ నాయకుడు మద్దిరాల రంగారెడ్డి, మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, నాయకులు శాంతమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, పుట్టల నాగయ్య, కృష్ణ, వెంకట్‌రెడ్డి, వెంకన్న, సుధాకర్, సుధాకర్, జయ, సత్యం, పరమేష్, లింగయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్నట్లు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెం గ్రామంలో శనివారం 226 మంది పేదలకు ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డితో కలిసి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల క్రితం తన తండ్రి జానారెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు కృషి చేశారని, అనివార్య కారణాల వల్ల ఆగిపోయాయని ప్రస్తుతం తన హయాంలో అందజేస్తున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. గ్రామాభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. వాగు వెంట వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులకు రానట్లయితే వారికి కూడా వచ్చే విధంగా తాను కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, నాయకులు అల్లి పెద్దిరాజు, యడవెల్లి వల్లభరెడ్డి, శాగం రాఘవరెడ్డి, రమావత్ కృష్ణానాయక్, గోదాల వెంకట్‌రెడ్డి, గడ్డం నవీన్‌రెడ్డి, రామకృష్ణ, మెరావత్ మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను అందించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్

బస్ షెల్టర్‌లో కూర్చొని సమస్యలను విని...

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయడానికి బోయగూడెం గ్రామానికి వెళ్లే క్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలో గ్రామస్థులను చూసి తన వాహనాన్ని ఆపారు. ఆయన రోడ్డు పక్కనే ఉన్న బస్ షెల్టర్‌లో కూర్చున్న వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తక్షణమే కృషి చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన గాలమ్మ అనే మహిళ తన కోడలు ఒంటరిగా ఉంటుందని ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఎమ్మెల్యేకు విన్నవించింది. దీంతో తక్షణమే స్పందించిన ఆయన ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామంలోని రామాలయం వీధిలో కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రావట్లేదని ఫిర్యాదు చేయగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులతో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వారి బాగోగుల గురించి ఆరా తీసి కొద్దిసేపు ముచ్చటించి అక్కడి నుంచి బోయగూడెం గ్రామానికి వెళ్లారు.

కల్యాణలక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరం

మాడ్గులపల్లి: కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కన్నెకల్ గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మండలంలోని గారకుంటపాలెం, మాచినపల్లి, నారాయణపురం గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు బోడ యాదయ్య, భాస్కర్‌రెడ్డి, కొండేటి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఏంబీఏ సభ్యులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాడ్మింటన్ జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ అన్నారు. పట్టణంలోని ఎంబీఏ స్టేడియంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవి శిబిరాలు క్రీడాసక్తిని పెంచడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని నాన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణకు హాజరైన విద్యార్థులకు బాడ్మింటన్ అసోసియేషన్ టీషర్ట్స్ బహూకరించగా, ఏంబీఏ స్నాక్స్ అందజేసినట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన అనంతరం చదువుతో పాటు క్రీడాసాధన చేయాలని సూచించారు. అనంతరం శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ గుండు అంజయ్య, డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, నవీన్, విక్రాంత్‌రెడ్డి, సికిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆలయంలో సుగంధ ద్రవ్య పూజ

నాగార్జునసాగర్, జూన్7(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలల్లో భాగంగా రెండోరోజు 108 కలశాలతో సుగంధం ద్రవ్యములతో కలశ పూజ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెగా చేశారు. సాయంత్రం 108గండజ్యోతులతో అలంకరించి గండదీపం వెలిగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

దేవరకొండ, డిండి, చింతపల్లి, దామరచర్ల, మాడ్గులపల్లి, మిర్యాలగూడ టౌన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి వనం నరేందర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్, పార్టీ రాష్ట్ర నాయకులు అన్నారు. వికసిత్ భారత్, సుపరిపాలనే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం జిల్లాలోని పలు మండలాల్లో సమావేశాలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందేలా కృషి చేయాలన్నారు. మోదీ 11 సంవత్సరాలు కుంభకోణాలు లేకుండా సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశాన్ని చూసి యావద్దేశం గర్విస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసమే కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

● దేవరకొండ, డిండిలో నిర్వహించిన సమావేశాల్లో వనం నరేందర్‌రెడ్డి, లాలునాయక్ మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, రాష్ట్ర నా యకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్‌యాదవ్, జెల్లా భాస్కర్, ఇడెం రవికుమార్, సహదేవ్, నాగేంద్ర, చండీశ్వర్, రెడ్డి శంకర్, సేతాళ్ల వెంకటేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి, ఏటీ కృష్ణ, అంజియాదవ్, ఎల్లకుర్తి జైపాల్, రామకృష్ణ, రాఘవేందర్, సాయికుమార్, సాయి పాల్గొన్నారు.

● చింతపల్లిలో నిర్వహించిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, నాయకులు శివర్ల రమేష్‌యాదవ్, కుక్కడపు రామకృష్ణ, అనిత, వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, మహేష్, సైదులు, శేషు, మధు, రవి, అభినవ్ పాల్గొన్నారు.



దామరచర్లలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు సత్యప్రసాద్

● దామరచర్లలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్ మాట్లాడుతూ దేశం వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మేష్యానాయక్, నాయకులు ఈగ సైదారావు, బి.జానకిరాంరెడ్డి, నిమ్మల విజయ్, బి.శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రంగానాయక్, సైదిరెడ్డి, వెంకట్‌రామ్‌నాయక్, లింగ పాల్గొన్నారు.

● మాడ్గులపల్లిలో పార్టీ మండల మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సజ్జల నాగిరెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, బొమ్మకంటి నరసింహ, కడియం సైదులు, వేముల లక్ష్మణ్, మల్లేష్, గురుస్వామి, దశరథ, రాంరెడ్డి, భిక్షం, విద్యాసాగర్, రంజిత్, చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, మురళీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ పట్టణ ప్రభారి కొండేటి సరిత మాట్లాడుతూ మోదీ పరిపాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు చిల్లంచర్ల అభి, జిల్లా కార్యదర్శి బంటు గిరి, నాయకులు బొట్టు సోములు, శివరాం, అశోక్, రమేష్, చరణ్‌తేజ, రవిచంద్ర, రమణ, అజయ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.